


డైనమిక్
# జనం వాయిస్
RNI NO:TGTEL/26/A0383
తెలుగు దినపత్రిక
WWW.JANAMVOICE.COM

పైన ఉన్న క్యూ.ఆర్ కోడ్ ను స్కాన్ చేసి "జనం వాయిస్" దినపత్రిక ను చదవండి.

తెలంగాణ | శుక్రవారం | 18-09-2026 | సంపుటి: 01 | సంచిక : 245 | పేజీలు : 12


## కీసర పోలీస్ స్టేషన్‌లో లంచం బాగోతం

ఏసీబీకి అడ్డంగా దొరికిన కీసర సీఐ, ఎస్ఐ.
రూ.5 లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ కీసర సీఐ, ఎస్ఐ.
స్టేషన్ బెయిల్ కోసం లంచం డిమాండ్ చేసిన పోలీసులు.
ఏసీబీ వలకు రెడ్ హ్యాండెడ్‌గా చిక్కిన సబ్-ఇన్‌స్పెక్టర్.
గతంలో బిర్యానీలు, కూల్ డ్రింకులు కూడా తెప్పించుకున్నట్లు ఆరోపణలు.

2



## మావోయిస్టులకు భారీ దెబ్బ.

రూ.2.20 కోట్ల రివార్డు ఉన్న అగ్రనేత లొంగుబాటు.
మావోయిస్ట్ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు అసిమ్ మండల్ లొంగుబాటు.
జార్ఖండ్, ఒడిశాలలో కలిపి ఇతనిపై రూ.2.20 కోట్ల రివార్డు.



2





## తెలంగాణలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు.

ఓటర్ల జాబితా షెడ్యూల్ విడుదల.
పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల జాబితా తయారీకి షెడ్యూల్ విడుదల.
మహబూబ్‌నగర్, వరంగల్ నియోజకవర్గాలకు ఎన్నికల ప్రక్రియ.
సెప్టెంబర్ 20 నుంచి నవంబర్ 6 వరకు దరఖాస్తుల స్వీకరణ.
పాత ఓటర్లు కూడా మళ్లీ కొత్తగా నమోదు చేసుకోవాలని స్పష్టం.
డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితా ప్రకటన.

12

## చరిత్రను ఎవరూ దాచిపెట్టలేరు



రేవంత్‌రెడ్డిపై కిషన్ రెడ్డి ఫైర్.
తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న కిషన్ రెడ్డి.
రజాకార్ల ఘోరాలను గత పాలకులు తొక్కిపెట్టారని మండిపాటు.
ఎంఐఎంకు అనుకూలంగా రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని విమర్శ.

**జనం వాయిస్, హైదరాబాద్, సెప్టెంబర్ 17:** సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన 'తెలంగాణ విమోచన దినోత్సవం' వేడుకల్లో భారత ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలపై విరుచుకుపడ్డారు. తెలంగాణలో రజాకార్లు జరిపిన నరమేధం, ఘోరాలను గత పాలకులు చరిత్ర - మిగతా 2 లో...

# 933 ఎకరాలు ఉన్నట్లు నిరూపిస్తే రాసిస్తాం.

## రేవంత్‌కు కేటీఆర్ ఛాలెంజ్

- సిట్టింగ్ జడ్జితో విచారణకు కేటీఆర్ సవాల్.
- కేసీఆర్ ఆస్తులపై ఆరోపణలను ఖండించిన కేటీఆర్.
- 67 ఎకరాల భూమిపై కేటీఆర్ వివరణ.
- 933 ఎకరాలు ఉన్నట్లు నిరూపిస్తే రాసిస్తామని ప్రకటన.
- రేవంత్ ఆస్తులపైనా కేటీఆర్ ప్రశ్నలు.







**జనం వాయిస్, హైదరాబాద్, సెప్టెంబర్ 17:** మాజీ సీఎం కేసీఆర్ ఆస్తులపై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన ఆరోపణలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. రాష్ట్ర ప్రభుత్వానికి దమ్ముంటే కేసీఆర్, రేవంత్‌రెడ్డి ఆస్తులపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని సవాల్ చేశారు. ఆరోపణలు నిజమని తేలితే ఎలాంటి శిక్షకైనా సిద్ధమని అన్నారు. గురువారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. అసెంబ్లీలో కేసీఆర్ కుటుంబ సభ్యుల భూములపై రేవంత్‌రెడ్డి చేసిన ఆరోపణలను ఆయన ఖండించారు. కేసీఆర్‌కు వెయ్యి ఎకరాల ఫామ్‌హౌస్ ఉందంటూ ఇన్నాళ్లూ ప్రచారం చేసి.. అసెంబ్లీలో మాత్రం 67 ఎకరాలు ఉన్నట్లు సీఎం చెప్పారని కేటీఆర్ అన్నారు. తప్పుడు ప్రచారం చేసినందుకు రేవంత్‌రెడ్డి కేసీఆర్‌కు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్‌కు 933 ఎకరాల భూమి ఉందని ప్రభుత్వం నిరూపిస్తే ఆ భూములను రాసిచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ కుటుంబ ఆస్తులపై పుట్టుపూర్వోత్తరాలతో సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కోరారు. కేసీఆర్ భూస్వామ్య కుటుంబంలో పుట్టారని, తమ తాతకు వందల ఎకరాల భూమి ఉండేదని కేటీఆర్ చెప్పారు. ఇప్పుడు 67 ఎకరాలు ఉండటం తప్పా? అని ప్రశ్నించారు. ఇదే సమయంలో రేవంత్‌రెడ్డి ఆస్తులపైనా కేటీఆర్ ప్రశ్నలు సంధించారు. తాను అమెరికాలో ఉద్యోగం చేసి సంపాదించుకున్నానని చెబుతున్నా.. రేవంత్‌రెడ్డికి జూబ్లీహిల్స్‌లో ప్యాలెస్ లాంటి ఇల్లు, ఇన్ని ఆస్తులు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఆయన తమ్ముళ్లు ఏరోస్పేస్ కంపెనీలు ఎలా ఏర్పాటు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం అయ్యాక ఆయన చిన్నాన్న ఎందుకు ఆత్మహత్య చేసుకున్నారో వివరించాలని కోరారు. - మిగతా 2 లో...

## కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై ప్రభుత్వ దృష్టి.



- రంగంలోకి రెవెన్యూ అధికారులు. కేసీఆర్ ఫామ్‌హౌస్ భూములపై ప్రభుత్వం చర్యలు.
- సమీపంలోని ప్రభుత్వ భూములపై రెవెన్యూ అధికారుల ఆరా.
- సర్వే నంబర్లు, పాత రికార్డుల సేకరణ. అసెంబ్లీలో సీఎం రేవంత్ ప్రకటనతో కదలిక.

**జనం వాయిస్, హైదరాబాద్, సెప్టెంబర్ 17:** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు చెందిన ఫామ్‌హౌస్ భూములపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించింది. సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం సమీపంలో ఉన్న ప్రభుత్వ - మిగతా 2 లో...

12

## డోర్నకల్ ఎమ్మెల్యే కారులో మంటలు.



తృటిలో తప్పిన ప్రమాదం.
డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్ర నాయక్ కారులో చెలరేగిన మంటలు.
ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడిన ఎమ్మెల్యే.
కారులో పవర్ బ్యాంక్ పేలడమే ప్రమాదానికి కారణం.
ఈ ఘటనలో డ్రైవర్‌కు స్వల్ప గాయాలు.
ప్రజాపాలన దినోత్సవానికి వెళ్తుండగా ఈ ఘటన.

## మోదీకి రాహుల్, ఖర్గే శుభాకాంక్షలు



ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్ష.
మోదీకి 76వ పుట్టినరోజు శుభాకాంక్షలు.
అఖిలేశ్, మాయావతి కూడా విషెస్.
శరద్ పవార్, ప్రియాంక చతుర్వేది శుభాకాంక్షలు.
విజయ్, స్టాలిన్ అభినందనలు.

2

## సెప్టెంబరు 17 చరిత్రకు మతం రంగు

సెప్టెంబర్ 17 సందర్భంగా జెండా ఆవిష్కరించిన కవిత.
తెలంగాణ పోరాట స్ఫూర్తిని గుర్తుచేసిన తెలంగాణ రక్షణ సేన అధినేత్రి.
కాంగ్రెస్, బీజేపీలపై కవిత విమర్శలు.
విలీన చరిత్రను వక్రీకరిస్తున్నాయని ఆరోపణ.
మతాలకు అతీతంగా ప్రజలు పోరాడారని వెల్లడి.



డైనమిక్ జనంవాయిస్ తెలుగు దినపత్రిక
నిజం మా మాట | న్యాయం మా ధ్యేయం | ప్రజల కోసం మా ప్రయాణం
PRGI NO: TGTEL/26/A0383

# కీసర పోలీస్ స్టేషన్‌లో లంచం బాగోతం

**జనం వాయిస్, మల్కాజ్‌గిరి, సెప్టెంబర్ 17:**
తెలంగాణలో ఇద్దరు పోలీసు అధికారులు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)కి చిక్కారు. మల్కాజ్‌గిరి కమిషనరేట్ పరిధిలోని కీసర పోలీస్ స్టేషన్‌లో ఈ ఘటన జరిగింది. రూ.5 లక్షలు లంచం డిమాండ్ చేసి, స్వీకరించిన కేసులో సర్కిల్ ఇన్‌స్పెక్టర్/ఎస్‌హెచ్‌ఓ అర్కపల్లి ఆంజనేయులు, సబ్-ఇన్‌స్పెక్టర్ ద్యాప జ్ఞానేందర్ రెడ్డిని ఏసీబీ అధికారులు గురువారం అరెస్ట్ చేశారు. ఒక కేసులో స్టేషన్ బెయిల్ మంజూరు చేయడంతో పాటు బాధితుడిని, అతని స్నేహితుడిని ఇకపై వేధించకుండా ఉండేందుకు ఈ లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ తమ ప్రకటనలో వెల్లడించింది. పోలీసుల వేధింపులు ఎక్కువవడంతో బాధితుడు నేరుగా ఏసీబీని ఆశ్రయించాడు. ముందుగా రూ.10 లక్షలు డిమాండ్ చేసిన పోలీసులు, చివరికి రూ.5 లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్నారు. బాధితుడితో గత కొన్ని రోజులుగా నిందితులు బిర్యానీలు, కూల్ డ్రింకులు తెప్పించుకుని వేధించినట్లు కూడా ఆరోపణలు ఉన్నాయి. బాధితుడి ఫిర్యాదుతో ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో వలపన్నారు. బుధవారం అర్ధరాత్రి సమయంలో గణేష్ నిమజ్జన డ్యూటీలో ఉన్న ఎస్ఐ జ్ఞానేందర్ రెడ్డి, కీసర చెరువు సమీపంలో ఒక కారులో రూ.5 లక్షలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులు సూచన మేరకే ఎస్ఐ ఈ డబ్బును స్వీకరించినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. ఏసీబీ అధికారులను చూసి తప్పించుకోవడానికి ప్రయత్నించినప్పటికీ, ఎస్ఐని వెంటనే అదుపులోకి తీసుకున్నారు. ఈ ఆపరేషన్ అనంతరం ఇన్‌స్పెక్టర్, ఎస్ఐ ఇద్దరినీ అరెస్ట్ చేసిన ఏసీబీ, వారిని నాంపల్లిలోని ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరచనుంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కీసర పోలీస్ స్టేషన్‌తో పాటు అధికారుల నివాసాల్లోనూ ఏసీబీ సోదాలు నిర్వహించింది. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే, టోల్-ఫ్రీ నంబర్ 1064కు సంప్రదించాలని, ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచుతామని ఏసీబీ ప్రజలకు సూచించింది.

# మావోయిస్టులకు భారీ దెబ్బ.

**జనం వాయిస్, డెస్క్, సెప్టెంబర్ 17:**
మావోయిస్టు పార్టీకి పెను దెబ్బ తగిలింది. సీపీఐ (మావోయిస్ట్) కేంద్ర కమిటీ సభ్యుడైన అసిమ్ మండల్ అలియాస్ ఆకాశ్ పశ్చిమ బెంగాల్‌లో లొంగిపోయినట్లు అధికారులు వెల్లడించారు. ఇతనిపై జార్ఖండ్, ఒడిశా రాష్ట్రాలు భారీ మొత్తంలో రివార్డులు ప్రకటించాయి. జార్ఖండ్ ప్రభుత్వం ఇతని తలపై రూ.1 కోటి రివార్డు ప్రకటించగా, ఒడిశా ప్రభుత్వం రూ.1.20 కోట్లు రివార్డు ప్రకటించింది. మొత్తం మీద ఇతనిపై రూ.2.20 కోట్ల రివార్డు ఉంది. పశ్చిమ బెంగాల్‌లోని పశ్చిమ మేదినీపూర్ జిల్లా, చంద్రకోన పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉత్తర ఫుల్‌చుక్ గ్రామ నివాసి అయిన అసిమ్ మండల్.. మావోయిస్టు పార్టీలో ఆకాశ్, తిమిర్, మనోజ్, దీపక్, రాకేశ్ వంటి పలు పేర్లతో కార్యకలాపాలు సాగించాడు. ముఖ్యంగా జార్ఖండ్‌లోని కోల్హాన్, సారండా ప్రాంతాల్లో అనేక సంవత్సరాలుగా మావోయిస్టు కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొన్నాడు. ఇతని లొంగుబాటును జార్ఖండ్ పోలీసులు కూడా ధృవీకరించారు. జార్ఖండ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో ఇతనిపై సుమారు 55 తీవ్రమైన క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. వీటిలో చాలా వరకు భద్రతా బలగాలపై దాడులు, ఎన్‌కౌంటర్లకు సంబంధించినవే. 2026 మార్చి 1న చైబాసాలోని మరంగ్‌పొంగ వద్ద జరిగిన ఎన్‌కౌంటర్‌లో కోబ్రా 209వ బెటాలియన్‌కు చెందిన అసిస్టెంట్ కమాండెంట్‌తో సహా ఇద్దరు భద్రతా సిబ్బంది గాయపడటంలో ఇతని పాత్ర ఉంది. అలాగే, 2025 ఏప్రిల్ 12న రాధాపోర వద్ద జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఒక జార్ఖండ్ జాగ్వార్ జవాన్ మరణించాడు. ఇవేకాక, 2023 జనవరి 11న టోంటో పోలీస్ స్టేషన్ పరిధిలోని తుంబహాక అటవీ ప్రాంతంలో జరిగిన ఐఈడీ పేలుడులో 9 మంది కోబ్రా బెటాలియన్ సిబ్బంది గాయపడ్డారు. 2020 మే 31న జోన్వాలో, 2018 జులై 11న ఝూటీ పహారీలో జరిగిన దాడుల్లో చెరొక భద్రతా సిబ్బంది మరణించారు. ఈ ఘటనలన్నింటిలోనూ అసిమ్ మండల్ కీలక సూత్రధారిగా ఉన్నట్లు రికార్డులు చెబుతున్నాయి. ప్రస్తుతం అసిమ్ మండల్‌ను అదుపులోకి తీసుకున్న భద్రతా ఏజెన్సీలు.. మావోయిస్టుల నెట్‌వర్క్, ఆయుధ నిల్వలు, రహస్య స్థావరాలపై కీలక సమాచారం రాబట్టేందుకు విచారిస్తున్నాయి. ముఖ్యంగా సారండా అడవుల్లో దాచిపెట్టిన ఆయుధాలు, పేలుడు పదార్థాల గురించి ఇతని ద్వారా కీలక సమాచారం లభించవచ్చని అధికారులు భావిస్తున్నారు. ఈ లొంగుబాటుతో మావోయిస్టు ఉద్యమానికి గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లయింది.

# చరిత్రను ఎవరూ దాచిపెట్టలేరు



**జనం వాయిస్, హైదరాబాద్, సెప్టెంబర్ 17:**
సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన 'తెలంగాణ విమోచన దినోత్సవం' వేడుకల్లో భారత ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం పార్టీలపై విరుచుకుపడ్డారు. తెలంగాణలో రజాకార్లు జరిపిన నరమేధం, ఘోరాలను గత పాలకులు చరిత్ర పుటల నుంచి తొక్కిపెట్టారని మండిపడ్డారు. చరిత్రను ఎంత దాచాలని చూసినా సత్యం దాగిపోదని స్పష్టం చేశారు. ఎంఐఎంకు భయపడే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించడానికి వెనుకాడాయని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి సైతం ఎంఐఎంకు అనుకూలంగా ఓటు బ్యాంక్ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీ సాక్షిగా నిజాం పాలకులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పొగడటాన్ని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. "నిజాం నిజంగానే మంచివాడైతే తెలంగాణ విమోచన కోసం సాయుధ పోరాటాలు ఎందుకు చేయాల్సి వచ్చింది? 'ఆపరేషన్ పోలో' ఎందుకు చేపట్టాల్సి వచ్చింది?" అని నిలదీశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న ఈ తరహా ఓటు బ్యాంక్ రాజకీయాలకు రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# డోర్నకల్ ఎమ్మెల్యే కారులో మంటలు.



**జనం వాయిస్, హైదరాబాద్, సెప్టెంబర్ 17:**
డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రాంచంద్ర నాయక్‌కు పెను ప్రమాదం త్రుటిలో తప్పింది. ఆయన ప్రయాణిస్తున్న కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో తీవ్ర కలకలం రేగింది. ఈ ఘటనలో ఎమ్మెల్యే సురక్షితంగా బయటపడగా, ఆయన కారు డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు ఎమ్మెల్యే రాంచంద్ర నాయక్ మహబూబాబాద్ కలెక్టరేట్‌కు బయలుదేరారు. మార్గమధ్యంలో చింతపల్లి వద్దకు రాగానే ఆయన కారులో నుంచి పొగలు రావడం మొదలైంది. కారులో ఉన్న పవర్ బ్యాంక్ పేలడంతో కేబిన్‌లో మంటలు వేగంగా వ్యాపించాయి. వెంటనే అప్రమత్తమైన ఎమ్మెల్యే, సిబ్బంది కారును నిలిపివేసి కిందకు దిగిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో డ్రైవర్ మాత్రం స్వల్పంగా గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే ఎమ్మెల్యే మరో వాహనంలో మహబూబాబాద్ కలెక్టరేట్‌కు బయలుదేరి వెళ్లారు. తమ నాయకుడి కారులో మంటలు చెలరేగాయన్న వార్త తెలియడంతో నియోజకవర్గ ప్రజలు, అభిమానులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. అయితే, ఆయన సురక్షితంగా ఉన్నారని తెలియడంతో ఊపిరి పీల్చుకున్నారు.





# తెలంగాణలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు.

**జనం వాయిస్, హైదరాబాద్, సెప్టెంబర్ 17:**
తెలంగాణలోని రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాల ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా తయారీ షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్, వరంగల్- ఖమ్మం- నల్గొండ స్థానాలకు ఓటర్ల నమోదు ప్రక్రియ త్వరలోనే ప్రారంభం కానుంది. ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం, సెప్టెంబర్ 20న ఓటర్ల నమోదుకు సంబంధించి పబ్లిక్ నోటీసు జారీ చేయనున్నారు. అప్పటి నుంచి నవంబర్ 6 వరకు అర్హులైన పట్టభద్రులు తమ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. అనంతరం నవంబర్ 25న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురిస్తారు. ఈ జాబితాపై అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణకు నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకు గడువు ఉంటుంది. వీటిని పరిష్కరించిన అనంతరం, డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితాను విడుదల చేస్తారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఒక కీలక విషయాన్ని స్పష్టం చేశారు. గతంలో పట్టభద్రుల ఓటరుగా పేరు నమోదు చేసుకున్న వారు కూడా తప్పనిసరిగా తిరిగి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పాత ఓటు రద్దవుతుందని, కొత్త జాబితాలో పేరు నమోదైతేనే ఓటు హక్కు వినియోగించుకోవడానికి అవకాశం ఉంటుందని వివరించారు. ప్రస్తుతం ఈ రెండు స్థానాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్సీలు వాణీదేవి, తీన్మార్ మల్లన్నల పదవీకాలం వచ్చే ఏడాది మార్చి నెలతో ముగియనుంది. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా రూపకల్పన ప్రక్రియను ప్రారంభించింది.

# 933 ఎకరాలు ఉన్నట్లు నిరూపిస్తే రాసిస్తాం.

**జనం వాయిస్, హైదరాబాద్, సెప్టెంబర్ 17:**
మాజీ సీఎం కేసీఆర్ ఆస్తులపై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన ఆరోపణలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. రాష్ట్ర ప్రభుత్వానికి దమ్ముంటే కేసీఆర్, రేవంత్‌రెడ్డి ఆస్తులపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని సవాల్ చేశారు. ఆరోపణలు నిజమని తేలితే ఎలాంటి శిక్షకైనా సిద్ధమని అన్నారు. గురువారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. అసెంబ్లీలో కేసీఆర్ కుటుంబ సభ్యుల భూములపై రేవంత్‌రెడ్డి చేసిన ఆరోపణలను ఆయన ఖండించారు. కేసీఆర్‌కు వెయ్యి ఎకరాల ఫామ్‌హౌస్ ఉందంటూ ఇన్నాళ్లూ ప్రచారం చేసి.. అసెంబ్లీలో మాత్రం 67 ఎకరాలు ఉన్నట్లు సీఎం చెప్పారని కేటీఆర్ అన్నారు. తప్పుడు ప్రచారం చేసినందుకు రేవంత్‌రెడ్డి కేసీఆర్‌కు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.



కేసీఆర్‌కు 933 ఎకరాల భూమి ఉందని ప్రభుత్వం నిరూపిస్తే ఆ భూములను రాసిచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ కుటుంబ ఆస్తులపై పుట్టుపూర్వోత్తరాలతో సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కోరారు. కేసీఆర్ భూస్వామ్య కుటుంబంలో పుట్టారని, తమ తాతకు వందల ఎకరాల భూమి ఉండేదని కేటీఆర్ చెప్పారు. ఇప్పుడు 67 ఎకరాలు ఉండటం తప్పా? అని ప్రశ్నించారు. ఇదే సమయంలో రేవంత్‌రెడ్డి ఆస్తులపైనా కేటీఆర్ ప్రశ్నలు సంధించారు. తాను అమెరికాలో ఉద్యోగం చేసి సంపాదించుకున్నానని చెబుతున్నా.. రేవంత్‌రెడ్డికి జూబ్లీహిల్స్‌లో ప్యాలెస్ లాంటి ఇల్లు, ఇన్ని ఆస్తులు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఆయన తమ్ముళ్లు ఏరోస్పేస్ కంపెనీలు ఎలా ఏర్పాటు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం అయ్యాక ఆయన చిన్నాన్న ఎందుకు ఆత్మహత్య చేసుకున్నారో వివరించాలని కోరారు. రేవంత్‌రెడ్డి తమ పార్టీ నేతలపై ఇష్టానుసారంగా ఆరోపణలు చేస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. ప్రతి పథకంలోనూ స్కామ్ ఉంటోందని ఆరోపించారు.

# కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై ప్రభుత్వ దృష్టి.

**జనం వాయిస్, హైదరాబాద్, సెప్టెంబర్ 17:**



మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు చెందిన ఫామ్‌హౌస్ భూములపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించింది. సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం సమీపంలో ఉన్న ప్రభుత్వ భూముల వివరాలను రెవెన్యూ అధికారులు సేకరిస్తున్నారు. ఈ మేరకు క్షేత్రస్థాయిలో నివేదికలు సిద్ధం చేస్తున్నారు. ఫామ్‌హౌస్‌కు సమీపంలో ఉన్న ప్రభుత్వ భూముల సర్వే నంబర్లు, గతంలో ఆ భూములను సాగు చేసిన రైతుల పేర్లు, ప్రస్తుత భూ రికార్డుల వివరాలతో అధికారులు సమగ్ర నివేదికలను రూపొందిస్తున్నారు. కేసీఆర్ ఫామ్‌హౌస్ భూములపై విచారణ జరిపిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ ప్రకటనకు అనుగుణంగానే అధికారులు ఇప్పుడు చర్యలు ప్రారంభించారు. ఇందులో భాగంగానే ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంపై దృష్టి పెట్టారు. కేసీఆర్ భూముల విస్తీర్ణం, వాటి స్వరూపంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య రాజకీయ వివాదం కొనసాగుతున్న తరుణంలో ఈ పరిణామం ప్రాధాన్యత సంతరించుకుంది.

# మోదీకి రాహుల్, ఖర్గే శుభాకాంక్షలు

**జనం వాయిస్, హైదరాబాద్, సెప్టెంబర్ 17:**



ప్రధాని నరేంద్ర మోదీ 76వ పుట్టినరోజు సందర్భంగా ప్రతిపక్ష పార్టీల నేతలు శుభాకాంక్షలు తెలిపారు. మోదీ ఆరోగ్యంగా, సుదీర్ఘకాలం జీవించాలని ఆకాంక్షించారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. "ప్రధాని నరేంద్ర మోదీజీకి పుట్టినరోజు శుభాకాంక్షలు. ఆయన మంచి ఆరోగ్యంతో దీర్ఘాయుష్షుతో ఉండాలని కోరుకుంటున్నా" అని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కూడా మోదీకి శుభాకాంక్షలు చెబుతూ.. మంచి ఆరోగ్యం, దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ ఎంపీ మనీశ్ తివారీ, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ సైతం శుభాకాంక్షలు తెలిపారు. బీఎస్పీ అధినేత్రి మాయావతి, ఎన్సీపీ (ఎస్పీ) చీఫ్ శరద్ పవార్, శివసేన (యూబీటీ) నేత ప్రియాంక చతుర్వేది కూడా మోదీకి జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్, డీఎంకే అధినేత ఎం.కె.స్టాలిన్ కూడా మోదీకి శుభాకాంక్షలు తెలిపారు. ఆరోగ్యం, సంతోషంతో సుదీర్ఘ జీవితం గడపాలని ఆకాంక్షించారు. మోదీ 76వ పుట్టినరోజు సందర్భంగా బీజేపీ గురువారం 'సేవా సంకల్ప్ అభియాన్' పేరుతో నెల రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది. మోదీ ప్రజా జీవితంలో 25 ఏళ్లు పూర్తిచేసుకుంటున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అక్టోబర్ 7తో మోదీ ప్రజా జీవితంలో 25 ఏళ్లు పూర్తవుతాయని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ఈ నెల 9న ప్రకటించారు. 2014 నుంచి కేంద్రంలో మోదీ నేతృత్వంలో బీజేపీ ప్రభుత్వం కొనసాగుతోంది. వరుసగా మూడు లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ విజయాల్లో మోదీ కీలకంగా వ్యవహరించారు.

# సెప్టెంబరు 17 చరిత్రకు మతం రంగు

**జనం వాయిస్, హైదరాబాద్, సెప్టెంబర్ 17:**
తెలంగాణ విలీన పోరాట యోధుల స్ఫూర్తితో రాష్ట్రంలో రాజ్యమేలుతున్న అరాచక శక్తులను గద్దె దించుతామని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. సెప్టెంబర్ 17ను పురస్కరించుకుని బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో గురువారం ఆమె జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. సెప్టెంబర్ 17 తెలంగాణ పౌరుషానికి, పోరాట పటిమకు, త్యాగాల చరిత్రకు నిదర్శనమన్నారు. అయితే ఈ చారిత్రక రోజును కాంగ్రెస్, బీజేపీలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరిస్తున్నాయని విమర్శించారు. తెలంగాణ విలీనానికి స్టేట్ కాంగ్రెస్ పోరాటమే కారణమని సీఎం చెబుతున్నారని, అది వాస్తవం కాదని కవిత అన్నారు. సంస్థానాల్లో పోరాటం చేయడం తమ విధానం కాదని అప్పట్లో మహాత్మా గాంధీ చెప్పిన విషయాన్ని ఆమె గుర్తుచేశారు. నిజాం ప్రభుత్వం పేదలకు ఇచ్చిన 10 లక్షల ఎకరాల భూమిని భారత యూనియన్‌లో విలీనం తర్వాత కాంగ్రెస్ తిరిగి జమీందార్లకు అప్పగించిందని ఆరోపించారు. బీజేపీ తీరుపైనా కవిత మండిపడ్డారు. ముస్లిం రాజుపై హిందువులు చేసిన పోరాటంగా ఆనాటి చరిత్రకు మతం రంగు పులిమేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఆ పోరాటం జరిగిన సమయంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఉనికిలోనే లేవని అన్నారు. జాగీర్దార్లు, జమీందార్ల దాష్టీకాలకు వ్యతిరేకంగా మతాలకు అతీతంగా ప్రజలే స్వచ్ఛందంగా పోరాటం చేశారని కవిత తెలిపారు. వట్టికోట ఆళ్వార్ స్వామి, సురవరం ప్రతాపరెడ్డి, రావి నారాయణరెడ్డి వంటి వారు సైకిళ్లపై తిరుగుతూ ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని గుర్తుచేశారు. కాళోజీ, దాశరథి, షోయాబుల్లాఖాన్, మగ్దూం మొయినుద్దీన్ వంటి కవులు, రచయితలు తమ రచనలతో ప్రజల్లో పోరాట స్ఫూర్తిని నింపారని చెప్పారు. వారి స్ఫూర్తితో దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, షేక్ బందగీ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి వంటి వారు పోరాటంలో ముందుకు వచ్చారని పేర్కొన్నారు. అదే స్ఫూర్తితో తెలంగాణ రక్షణ సేన కూడా కులమతాలకు అతీతంగా ప్రజల హక్కుల కోసం పోరాడుతుందని కవిత అన్నారు. రాష్ట్రంలో అరాచక పాలనకు అంతం పలికే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.



# వైభవంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం.

పబ్లిక్ గార్డెన్స్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించిన రేవంత్ రెడ్డి.
అమరవీరులకు నివాళులర్పించిన రేవంత్ రెడ్డి.
సామాజిక న్యాయమే పునాదిగా పాలన అందిస్తున్నామన్న సీఎం.
రాష్ట్రాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు.



**జనం వాయిస్, హైదరాబాద్, సెప్టెంబర్ 17:**
తెలంగాణ వ్యాప్తంగా 'తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ' వేడుకలు సెప్టెంబర్ 17న అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. హైదరాబాద్ నాంపల్లిలోని చారిత్రాత్మక పబ్లిక్ గార్డెన్స్‌లో నిర్వహించిన అధికారిక కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పబ్లిక్ గార్డెన్స్‌కు చేరుకునే ముందు గన్ పార్క్ వద్ద ఉన్న తెలంగాణ అమరవీరుల స్తూపాన్ని ముఖ్యమంత్రి సందర్శించారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరుల త్యాగాలను స్మరిస్తూ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పబ్లిక్ గార్డెన్స్‌లో పోలీసు బలగాల నుంచి రేవంత్ రెడ్డి గౌరవ వందనం స్వీకరించిన అనంతరం రాష్ట్ర ప్రజలకు ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకల్లో భాగంగా సీఎం ప్రసంగిస్తూ... ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, స్వేచ్ఛ, సామాజిక న్యాయమే పునాదిగా కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శకమైన 'ప్రజా పాలన'ను అందిస్తోందని స్పష్టం చేశారు. పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే తమ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని, రాష్ట్రాభివృద్ధి, రాష్ట్ర పునర్నిర్మాణ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సీఎం పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

దైనిక్ జనంవాయిస్ తెలుగు దినపత్రిక

# బాధ్యతారాహిత్య అధికారులపై చర్యలు తీసుకోవాలి.

- ప్రజా సేవలపై నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు.
- కార్పొరేషన్, ప్రభుత్వ ఆస్పత్రిపై ప్రత్యేక సమీక్ష జరపాలి.
- విధులకు గైర్హాజరయ్యే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలి.
- 1వ డివిజన్ కార్పొరేటర్ మడిపెల్లి విజయ మల్లేష్ డిమాండ్.



**జనం వాయిస్, గోదావరిఖని, సెప్టెంబర్ 17:** ప్రజలకు సేవ చేయాల్సిన ప్రభుత్వ ఉద్యోగులు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, ఉన్నతాధికారుల ఆదేశాలను ధిక్కరిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని రామగుండం నగర పాలక సంస్థ 1వ డివిజన్ కార్పొరేటర్ మడిపెల్లి విజయ మల్లేష్ డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేయాల్సిన సిబ్బంది బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం తీవ్రంగా విచారకరమన్నారు. రామగుండం నగర పాలక సంస్థలో డివిజన్లలో అభివృద్ధి పనులు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ సిబ్బందిని ఆదేశించినప్పటికీ, కొంతమంది సిబ్బంది విధులు నిర్వర్తించకుండా సెలవులు పెట్టి వెళ్లడం, బదిలీలు చేయించుకుంటామని బెదిరించడం వంటి చర్యలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయని వారు పేర్కొన్నారు. అధికారుల ఆదేశాలను పాటించకుండా విధులను నిర్లక్ష్యం చేయడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందన్నారు. అదేవిధంగా స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు సూపరింటెండెంట్ వైద్యులు, నర్సులకు సూచనలు చేస్తే సమ్మె, బంద్ వంటి హెచ్చరికలు చేయడం సరైన విధానం కాదని విజయ మల్లేష్ అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ప్రజాధనంతో జీతాలు పొందుతున్న వారు ప్రజలకు జవాబుదారీతనంతో పనిచేయాల్సిన బాధ్యత ఉందన్నారు.

### కలెక్టర్ తక్షణమే స్పందించాలి:

రామగుండం నగర పాలక సంస్థ, ప్రభుత్వ ఆస్పత్రి పనితీరుపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించాలని ఆయన కోరారు. విధులకు గైర్హాజరవుతూ ప్రజా సేవలకు ఆటంకం కలిగిస్తున్న సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, అధికారుల ఆదేశాలను ధిక్కరించే వారిపై క్రమశిక్షణను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ శాఖల్లో జవాబుదారీతనం పెంచి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందేలా జిల్లా యంత్రాంగం తక్షణ చర్యలు చేపట్టాలని 1వ డివిజన్ కార్పొరేటర్ మడిపెల్లి విజయ మల్లేష్ కోరారు.

# ప్రజా సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయమే లక్ష్యం

- ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు.
- ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ విప్.
- వెయ్యి రోజుల పాలనలో సంక్షేమానికి పెద్దపీట.
- పెద్దపల్లి అభివృద్ధికి రూ.82 కోట్లతో బైపాస్.
- ఆరోగ్యం, విద్య, రైతు సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యం







**జనం వాయిస్, పెద్దపల్లి, సెప్టెంబర్ 17:** ప్రజా సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు అన్నారు. ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకుందని తెలిపారు. జిల్లాలో 2,46,981 బీపీఎల్ కుటుంబాల్లోని 7.18 లక్షల మందికి సన్నబియ్యం, 1,40,116 కుటుంబాలకు గృహజ్యోతి ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో 5,982 మంది లబ్ధిదారులకు రూ.135 కోట్ల ఆర్థిక సహాయం అందించామని వివరించారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్‌తో పాటు రైతు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో సుమారు 40 వేల మంది విద్యార్థులకు ఉచిత అల్పాహారం అందిస్తున్నామని తెలిపారు. ఆరోగ్యశ్రీ ద్వారా 48,188 మందికి శస్త్రచికిత్సలు నిర్వహించి రూ.120.56 కోట్ల లబ్ధి చేకూర్చామని పేర్కొన్నారు. మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా హ్యామ్ మొదటి దశలో 141 కిలోమీటర్ల మేర 44 రహదారి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. పెద్దపల్లి ప్రజల చిరకాల కోరిక అయిన ఆర్టీసీ బస్ డిపో నిర్మాణానికి రూ.8.40 కోట్లు మంజూరయ్యాయని, అలాగే రూ.82 కోట్లతో నాలుగు వరుసల బైపాస్ రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. పారిశ్రామిక అభివృద్ధిలో భాగంగా టీజీఐపాస్ ద్వారా 31 యూనిట్లకు అనుమతులు ఇచ్చి రూ.17.75 కోట్ల పెట్టుబడులతో 346 ఉద్యోగ అవకాశాలకు మార్గం సుగమం చేశామని తెలిపారు. రామగిరి మండలం రత్నాపూర్‌లో రూ.700 కోట్లకు పైగా పెట్టుబడితో కోకాకోలా పరిశ్రమ ఏర్పాటుకు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, అదనపు కలెక్టర్ బి.శ్రీరాములు, డీసీపీ రాంరెడ్డి, మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, ఆర్డీఓ బి.గంగయ్య, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# సెర్ప్–మెప్మా విలీనానికి అడ్డంకులెందుకు?

- జీవో జారీ చేసినా ముందుకు సాగని ప్రక్రియపై ప్రశ్నలు.
- మెప్మా ఉద్యోగులకు సెర్ప్ ఉద్యోగులతో సమాన గుర్తింపు కల్పించాలి: మద్దెల దినేష్.



**జనం వాయిస్, గోదావరిఖని, సెప్టెంబర్ 17:** సెర్ప్, మెప్మా సంస్థల విలీనానికి ప్రభుత్వం జీవో జారీ చేసినప్పటికీ ప్రక్రియ ముందుకు సాగకపోవడంపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేష్ పేర్కొన్నారు. రెండు శాఖల మధ్య సమన్వయ లోపం, ఉద్యోగుల విలీనం, పథకాల అమలులో ఉన్న వ్యత్యాసాలు, సాంకేతిక సమస్యల పేరుతో ప్రక్రియను జాప్యం చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన, మహిళా స్వయం సహాయక సంఘాల బలోపేతం కోసం సెర్ప్, మెప్మా సంస్థలు పనిచేస్తున్నాయని దినేష్ తెలిపారు. ఈ రెండు సంస్థలను ఒకే వేదికపైకి తీసుకురావడం ద్వారా మహిళా సాధికారత, స్వయం ఉపాధి, బ్యాంకు రుణాలు, శిక్షణ, మార్కెటింగ్ వంటి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

### పథకాల తేడాలతో జాప్యం ఎందుకు?

సెర్ప్ గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలో, మెప్మా పట్టణాభివృద్ధి శాఖ పరిధిలో పనిచేస్తుండటంతో ఇరు సంస్థల పరిపాలనా విధానాలు, పథకాల అమలు, ఆర్థిక సహాయం, రుణాల విధానాల్లో తేడాలు ఉన్నాయని దినేష్ తెలిపారు. ఈ వ్యత్యాసాలను పరిష్కరించి విలీన ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. డిజిటల్ వ్యవస్థలు, ఆర్థిక లావాదేవీలు, సంఘాల పర్యవేక్షణను సమన్వయం చేయడం ద్వారా మరింత పారదర్శకత తీసుకురావచ్చని పేర్కొన్నారు.

### ఉద్యోగుల భవిష్యత్తుపై స్పష్టత ఏది?

సెర్ప్‌లో సుమారు 3,872 మంది, మెప్మాలో సుమారు 2 వేల మంది ఉద్యోగులు పనిచేస్తున్నారని దినేష్ తెలిపారు. విలీనం అనంతరం ఉద్యోగుల జీతాలు, సీనియారిటీ, పదోన్నతులు, బదిలీలు, విధుల కేటాయింపు, సర్వీసు నిబంధనలపై స్పష్టత అవసరమన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని తగిన విధంగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. మెప్మా రిసోర్స్ పర్సన్లకు నెలకు రూ.6 వేల వరకు, సెర్ప్ రిసోర్స్ పర్సన్లకు రూ.5 వేల వరకు చెల్లిస్తున్న పరిస్థితి ఉందని, ఇలాంటి వేతన వ్యత్యాసాలను తొలగించి ఉద్యోగులకు న్యాయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఏళ్ల తరబడి తక్కువ వేతనాలతో పనిచేస్తున్న మెప్మా ఉద్యోగులు జీతభత్యాల పెంపు, ఉద్యోగ భద్రత కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు.

### కమిటీ నివేదికపై ఉద్యోగుల ఎదురుచూపులు

విలీన ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ఇప్పటికే కమిటీని ఏర్పాటు చేసిందని దినేష్ తెలిపారు. అయితే కమిటీ నివేదికపై ఎందుకు జాప్యం జరుగుతోందో ప్రభుత్వం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. మెప్మా ఉద్యోగుల్లో నెలకొన్న అనిశ్చితిని తొలగించి, వారి సేవలకు తగిన గుర్తింపు, ఉద్యోగ భద్రత, మెరుగైన వేతనాలు కల్పించాలని కోరారు. సెర్ప్ ఉద్యోగులతో సమానంగా మెప్మా ఉద్యోగులకు గుర్తింపు కల్పిస్తూ, విలీన ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని మద్దెల దినేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ప్రలోభాలకు లొంగకుండా హక్కులను కాపాడుకోవాలి: సీఐటీయూ

**సింగరేణిలో ఏకపక్ష ఆధిపత్యానికి ఎ స్వస్తి పలకాలి**

**జనం వాయిస్, రామగుండం, సెప్టెంబర్ 17:** సింగరేణి బొగ్గు గని కార్మికులు ఎవరి ప్రలోభాలకు లొంగకుండా, తమ ఆత్మగౌరవాన్ని కాపాడుకుంటూ చైతన్యవంతంగా నిర్ణయం తీసుకోవాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) బ్రాంచ్ సెక్రటరీ కుంట ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం రామగుండం-2 ఏరియాలోని వకీల్ పల్లి మైన్ వద్ద కార్మికులతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా కుంట ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో కొన్ని సంఘాలు కార్మికుల ఓట్లను ఆకర్షించేందుకు మద్యం, విందులు, డబ్బు వంటి తాత్కాలిక ప్రలోభాలకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. ఎన్నికలు రాకముందుకే ఇప్పటి నుండే కార్మికులను ప్రలోభాలకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. తాత్కాలిక ప్రయోజనాల కోసం ఆశపడితే దశాబ్దాల పోరాటాలతో సాధించుకున్న హక్కులను తాకట్టు పెట్టినట్లవుతుందని హెచ్చరించారు. దశాబ్దాలుగా ఒకే గుర్తింపు పొందిన యూనియన్ నిరంతరం అధికారంలో ఉండటం వల్ల ఏకపక్ష ఆధిపత్యం పెరిగి, కార్మికుల ప్రయోజనాలకు నష్టం జరుగుతోందన్నారు. యాజమాన్యంతో లోపాయికారీ ఒప్పందాలు చేసుకుంటూ కార్మికుల ప్రయోజనాలను దెబ్బతీసే విధానాలకు ఎవరూ మద్దతు ఇవ్వకూడదని కోరారు. కార్మికుల శ్రమను దోచుకునే విధానాలకు వ్యతిరేకంగా గళమెత్తాల్సిన సంఘాలే యాజమాన్యానికి అనుకూలంగా వ్యవహరించడం శోచనీయమన్నారు. ?యువ కార్మికులే మార్పుకు నాంది పలకాలని, సింగరేణిలో నూతనంగా చేరిన యువ కార్మికులు సంస్థ చరిత్రను, కార్మిక సంఘాల పోరాటాలను, నైతిక విలువలను తెలుసుకోవాలని సూచించారు. ఎవరికీ భయపడకుండా, స్వేచ్ఛగా ఆలోచించి హక్కుల కోసం పోరాడే సంఘానికి అండగా నిలవాలన్నారు. వేతనాలు, అలవెన్సులు, మెరుగైన వైద్యం, భద్రతా హక్కుల సాధనతో పాటు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడే సంఘాన్ని బలపరచాలని




పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిట్ సెక్రెటరీ తిరుపతి, బ్రాంచ్ నాయకులు శివకుమార్, రాజేందర్, నరేష్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో యువ కార్మికులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ జయంతి సందర్భంగా అడవిశ్రీరాంపూర్ లో జెండా ఆవిష్కరణ

**జనం వాయిస్, ముత్తారం, సెప్టెంబర్ 17:** విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని అడవిశ్రీరాంపూర్‌లో విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ భగవాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విశ్వకర్మ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజ నిర్మాణంలో విశ్వకర్మలు అందిస్తున్న సేవలు, వారి వృత్తి నైపుణ్యాలు ఎంతో విలువైనవని పేర్కొన్నారు. కార్యక్రమంలో అకోజు అశోక్, అకోజు రమేష్, పాంచాల చక్రపాణి, తేజనా మూర్తి, మారుపాక మధుకర్, సతీష్, కరుణాకర్, సంపూర్ణ చారి, వెంకటేష్ చారి, రామగిరి రాజేశంతో పాటు మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# మాదాడి ప్రభాకర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు



**జనం వాయిస్, మంథని, సెప్టెంబర్ 17:** మంథని మండలం సూరయ్యపల్లి గ్రామానికి చెందిన సీనియర్ న్యాయవాది మాదాడి ప్రభాకర్ రెడ్డి సతీమణి మాణిక్యమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హైదరాబాద్‌లోని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాణిక్యమ్మ మృతికి మంత్రి శ్రీధర్ బాబు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# నిజామాబాద్‌లో యూట్యూబర్ వైష్ణవి భర్త హత్య

- కొబ్బరి బొండాల కత్తితో దాడి చేసి చంపిన వ్యక్తి.
- భార్య వైష్ణవి హత్య కేసులో హరిబాబు గతంలో నిందితుడు.
- పాత కక్షల నేపథ్యంలోనే ఈ హత్య జరిగిందని పోలీసుల అనుమానం.
- ఈ దాడిలో ముగ్గురు పాల్గొన్నట్లు ప్రాథమికంగా గుర్తింపు.



**జనం వాయిస్, నిజామాబాద్, సెప్టెంబర్ 17:** నిజామాబాద్ నగరంలో పట్టపగలే యూట్యూబర్ భర్త హత్య జరిగింది. యూట్యూబర్ వైష్ణవి భర్త చిట్టారి హరిబాబు (26)ను గుర్తుతెలియని వ్యక్తి కిరాతకంగా నరికి చంపాడు. నగరంలోని రాజరాజేంద్ర చౌరస్తా వద్ద ఈ ఘోరం జరిగింది. పాత కక్షల నేపథ్యంలోనే ఈ హత్య జరిగినట్లు పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, హరిబాబుపై ఓ వ్యక్తి కొబ్బరి బొండాలు నరికే కత్తితో విచక్షణారహితంగా దాడి చేసి ప్రాణాలు తీశాడు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వం ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ఈ దాడిలో ముగ్గురు నిందితులు పాల్గొన్నట్లు పోలీసులు గుర్తించారు. మిగతా వారు కారులో ఉండగా, ఓ వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన వైష్ణవి (19)కి, కోరుట్ల పట్టణంలోని ఏసుకోనిగుట్ట ప్రాంతానికి చెందిన హరిబాబుతో వివాహం జరిగింది. అయితే, గతంలో యూట్యూబర్‌గా గుర్తింపు పొందిన వైష్ణవి దారుణ హత్యకు గురైంది. ఆ సమయంలో ఆమె నాలుగు నెలల గర్భిణి. భర్త హరిబాబు ఆమెను గొంతు నులిమి చంపడమే కాకుండా, చేతులు, నుదుటిపై కత్తితో పొడిచినట్లు అప్పట్లో ఆరోపణలు వచ్చాయి. వైష్ణవి తండ్రి ఫిర్యాదు మేరకు అప్పట్లో పోలీసులు హరిబాబును అరెస్ట్ చేసి జైలుకు పంపారు. కొంతకాలం రిమాండ్‌లో ఉన్న అతడు, ఇటీవలే బెయిల్‌పై విడుదలయ్యాడు. ఈ క్రమంలోనే పాత కక్షల నేపథ్యంలో ప్రత్యర్థులు పథకం ప్రకారం హరిబాబును హత్య చేసినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుల కోసం గాలింపు చేపట్టారు.



డైనమిక్ జనంవాయిస్ తెలుగు దినపత్రిక

## తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం ఘనంగా నిర్వహణ

**జనం వాయిస్, మంచిర్యాల, సెప్టెంబర్ 17:**

తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని మంచిర్యాల నియోజకవర్గంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆదేశాల మేరకు ఆయన నివాసం వద్ద మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలకు ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్, కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, మహిళా, యువజన కాంగ్రెస్, NSUI నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# వెదురు వృక్షం... ప్రకృతికి వరం, మానవాళికి జీవనాధారం




ప్రకృతి మనిషికి అందించిన అమూల్యమైన వరాలలో వెదురు ఒకటి. పచ్చని వెదురు చెట్లు ప్రకృతి అందాన్ని పెంచడమే కాకుండా, పర్యావరణ పరిరక్షణకు, గ్రామీణ ప్రజల జీవనోపాధికి, హస్తకళల అభివృద్ధికి, స్థిరమైన ఆర్థిక వ్యవస్థకు ఎంతో ఉపయోగపడుతున్నాయి. తక్కువ కాలంలో పెరిగే ఈ మొక్కను పేదవాడి కలపగా, పచ్చని బంగారంగా పిలుస్తారు. వెదురు ప్రాధాన్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పేందుకు ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 18న ప్రపంచ వెదురు దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. వెదురు వనరుల సంరక్షణ, విస్తరణ, సుస్థిర వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించడం ఈ దినోత్సవ ప్రధాన ఉద్దేశం.ప్రపంచ వెదురు దినోత్సవాన్ని 2009 సెప్టెంబర్ 18న బ్యాంకాక్‌లో జరిగిన 8వ ప్రపంచ వెదురు కాంగ్రెస్ సందర్భంగా అధికారికంగా ప్రకటించారు. వరల్డ్ బాంబూ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఈ దినోత్సవం ప్రారంభమైంది. ప్రపంచవ్యాప్తంగా వెదురు వనరుల పరిరక్షణ, పరిశోధన, సాగు, వినియోగం, పరిశ్రమల అభివృద్ధికి ప్రోత్సాహం ఇవ్వడం దీని లక్ష్యం. వెదురు ఆధారిత ఉత్పత్తుల ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, పర్యావరణానికి అనుకూలమైన ప్రత్యామ్నాయాలను ప్రోత్సహించడం కూడా ఈ దినోత్సవం సందేశం.వెదురు గడ్డి కుటుంబానికి చెందిన మొక్క. ప్రపంచంలో అనేక రకాల వెదురు జాతులు ఉన్నాయి. కొన్ని జాతులు రోజుకు గణనీయమైన వేగంతో పెరుగుతాయి. సాధారణంగా కలప చెట్లు పెరిగేందుకు అనేక సంవత్సరాలు పడుతుండగా, వెదురు త్వరగా పెరిగి ఉపయోగానికి వస్తుంది. కొన్ని వెదురు జాతులు కొన్ని సంవత్సరాల్లోనే కోతకు అనుకూలంగా మారుతాయి.వెదురు కాండం బలంగా, తేలికగా ఉంటుంది. అందువల్ల నిర్మాణ రంగంలో, ఫర్నిచర్ తయారీలో, వ్యవసాయ పరికరాల్లో, బుట్టలు, చాపలు, గృహోపకరణాల తయారీలో విస్తృతంగా గృహోపకరణాల తయారీలో విస్తృతంగా ఉపయోగిస్తున్నారు. వెదురు వేర్ల వ్యవస్థ నేలను గట్టిగా పట్టుకుని మట్టి కోతను తగ్గించడంలో సహాయపడుతుంది. అయితే అన్ని ప్రాంతాల్లో వెదురు ఒకే విధంగా పెరగదు.



ఉపయోగిస్తున్నారు. వెదురు వేర్ల వ్యవస్థ నేలను గట్టిగా పట్టుకుని మట్టి కోతను తగ్గించడంలో సహాయపడుతుంది. అయితే అన్ని ప్రాంతాల్లో వెదురు ఒకే విధంగా పెరగదు. సరైన జాతి ఎంపిక, నీటి లభ్యత, నేల పరిస్థితులు, శాస్త్రీయ సాగు పద్ధతులు అవసరం.వెదురు గడ్డి కుటుంబానికి చెందిన మొక్క. ప్రపంచంలో అనేక రకాల వెదురు జాతులు ఉన్నాయి. కొన్ని జాతులు రోజుకు గణనీయమైన వేగంతో పెరుగుతాయి. సాధారణంగా కలప చెట్లు పెరిగేందుకు అనేక సంవత్సరాలు పడుతుండగా, వెదురు త్వరగా పెరిగి ఉపయోగానికి వస్తుంది. కొన్ని వెదురు జాతులు కొన్ని సంవత్సరాల్లోనే కోతకు అనుకూలంగా మారుతాయి.

వెదురు కాండం బలంగా, తేలికగా ఉంటుంది. అందువల్ల నిర్మాణ రంగంలో, ఫర్నిచర్ తయారీలో, వ్యవసాయ పరికరాల్లో, బుట్టలు, చాపలు, సరైన జాతి ఎంపిక, నీటి లభ్యత, నేల పరిస్థితులు, శాస్త్రీయ సాగు పద్ధతులు అవసరం.మన దేశంలోని అనేక గ్రామీణ ప్రాంతాల్లో వెదురు ప్రజల జీవనోపాధికి ముఖ్య ఆధారం. వెదురు కోత, శుద్ధి, బుట్టల తయారీ, చాపలు అల్లడం, ఫర్నిచర్ తయారీ వంటి పనుల ద్వారా వేలాది కుటుంబాలు ఆదాయం పొందుతున్నాయి. ముఖ్యంగా సంప్రదాయ వెదురు కళాకారులు తమ నైపుణ్యంతో ఎన్నో అందమైన వస్తువులను తయారు చేస్తున్నారు.

తెలంగాణలోనూ వెదురు ఆధారిత హస్తకళలకు, గ్రామీణ ఉపాధికి ప్రాధాన్యం ఉంది. వెదురు బుట్టలు, గంపలు, తట్టలు, అలంకరణ వస్తువులు గ్రామీణ జీవనంలో భాగంగా ఉన్నాయి. ఆధునిక మార్కెట్ అవసరాలకు అనుగుణంగా వెదురు ఉత్పత్తులకు కొత్త రూపకల్పన, నాణ్యత, మార్కెటింగ్ సౌకర్యాలు కల్పిస్తే కళాకారుల ఆదాయం పెరిగే అవకాశం ఉంది.ప్రపంచంలోని అనేక దేశాల్లో వెదురును గృహ నిర్మాణంలో ఉపయోగిస్తున్నారు. తేలికైన నిర్మాణాలు, తాత్కాలిక శిబిరాలు, వంతెనలు, పైకప్పులు, అలంకరణ నిర్మాణాల్లో వెదురు వినియోగం కనిపిస్తుంది. సరైన శాస్త్రీయ శుద్ధి, రక్షణ పద్ధతులతో వెదురు ఉత్పత్తుల మన్నికను పెంచవచ్చు.వెదురు ఆధారిత ఇంజినీరింగ్ ఉత్పత్తులు, బోర్డులు, ఫ్లోరింగ్, ఫర్నిచర్ వంటి రంగాల్లో పరిశ్రమలకు అవకాశాలు ఉన్నాయి. అయితే నిర్మాణంలో ఉపయోగించే వెదురు భద్రతా ప్రమాణాలు, స్థానిక నిర్మాణ నిబంధనలకు అనుగుణంగా ఉండాలి.వెదురు సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం రైతులకు నాణ్యమైన మొక్కలు, సాంకేతిక పరిజ్ఞానం, నీటి సదుపాయాలు, మార్కెట్ అవకాశాలు కల్పించాలి. వెదురు సాగు ద్వారా ఆదాయం పొందే రైతులకు సరైన ధర లభించేలా కొనుగోలు వ్యవస్థను బలోపేతం చేయాలి.అటవీ ప్రాంతాల్లో సహజంగా పెరిగే వెదురు వనరులను విచక్షణారహితంగా నరికివేయకుండా సంరక్షించాలి. స్థానిక ప్రజలు, గిరిజనులు, వెదురు కళాకారుల హక్కులను గౌరవిస్తూ వనరుల నిర్వహణ చేపట్టాలి. శాస్త్రీయ పరిశోధన, ఆధునిక సాంకేతికత, శిక్షణా కార్యక్రమాలు వెదురు రంగ అభివృద్ధికి దోహదపడతాయి.వెదురు ఉత్పత్తులను ఉపయోగించడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, వెదురు కళాకారులను ప్రోత్సహించడం, సహజ వనరులను సంరక్షించడం మన బాధ్యత.



ఆళవందార్ వేణు మాధవ్
8686051752,హైదరాబాద్

## విమోచన చరిత్రను భావితరాలకు చాటిచెప్పాలి.

- వీరుల త్యాగాలను స్మరించుకోవాలి.
- నరహరిశెట్టి రామకృష్ణ.

**జనం వాయిస్, శాయంపేట, సెప్టెంబరు 17:**



తెలంగాణ విమోచన ఉద్యమ చరిత్రను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ అన్నారు.

తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా గురువారం శాయంపేట మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. తొలుత వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రామకృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. 1948 సెప్టెంబరు 17 తెలంగాణ చరిత్రలో కీలకమైన రోజని పేర్కొన్నారు. నిజాం పాలన నుంచి హైదరాబాద్ సంస్థానం విముక్తి పొంది భారత యూనియన్‌లో విలీనమైన చారిత్రక ఘట్టం వెనుక ఎందరో ఉద్యమకారులు, ప్రజల పోరాటం, త్యాగాలు ఉన్నాయని తెలిపారు. సర్దార్ వల్లభభాయ్ పటేల్ నాయకత్వంలో చేపట్టిన ఆపరేషన్ పోలో అనంతరం హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైందన్నారు.తెలంగాణ విమోచన ఉద్యమంలో చాకలి ఐలమ్మ, కొమురం భీమ్ తదితరులు ప్రజల హక్కుల కోసం పోరాడారని రామకృష్ణ గుర్తుచేశారు. వారి త్యాగాలను నేటి తరం తెలుసుకునేలా కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. యువతలో దేశభక్తి, జాతీయ సమైక్యతా భావాలను పెంపొందించాలని సూచించారు.విమోచన దినోత్సవాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీజేపీ నిరంతరం కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. దేశ చరిత్రను, ఉద్యమకారుల త్యాగాలను ప్రజలకు తెలియజేయడమే కార్యక్రమాల ఉద్దేశమని తెలిపారు. చరిత్రను మరచిపోకుండా అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ సమైక్యత, సమగ్రత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రాయరాకుల మొగిలి, కార్మిక విభాగం జిల్లా కన్వీనర్ ఉప్పు రాజు, జిల్లా కౌన్సిల్ సభ్యుడు కానుగుల నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి భూతం తిరుపతి, సీనియర్ నాయకులు బూర ఈశ్వరయ్య, బాసని విద్యాసాగర్, వనం దేవరాజు, మండల కార్యదర్శి మేకల సుమన్, భూత్ అధ్యక్షులు కోడేపాక సంజీవరావు, కన్నెబోయిన రమేష్, బాసాని నవీన్, కొంగర సుధాకర్, కుక్కల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మోదీ జన్మదినం.. మొక్కలు నాటిన బీజేపీ..

**జనం వాయిస్,శాయంపేట,సెప్టెంబరు 17:**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా గురువారం బీజేపీ పార్టీ శాయంపేట మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి, సంక్షేమం వైపు ముందుకు సాగుతోందన్నారు. మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. మొక్కలను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.ఈ కార్యక్రమంలో రాయరాకుల మొగిలి, ఉప్పు రాజు, కానుగుల నాగరాజు, భూతం తిరుపతి, బూర ఈశ్వరయ్య, బాసని విద్యాసాగర్, వనం దేవరాజు, మేకల సుమన్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల సమస్యలపై పోరాటం.

- మహాసభకు తరలిరావాలి.
- ముక్కెర ముఖేష్ మాదిగ.

**జనం వాయిస్, శాయంపేట, సెప్టెంబరు 17:**




విద్యార్థుల సమస్యల పరిష్కారానికి పోరాటాలను బలోపేతం చేయాలని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఉమ్మడి వరంగల్--ఖమ్మం జిల్లాల ఇన్‌చార్జి ముక్కెర ముఖేష్ మాదిగ అన్నారు.ఈ మేరకు బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు శనిగరపు రోహిత్ మాదిగ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. అక్టోబర్ 6న ఉస్మానియా విశ్వవిద్యాలయం కేంద్రంగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో నిర్వహించనున్న మాదిగ విద్యార్థుల జాతీయ మహాసభను విజయవంతం చేయాలని ముఖేష్ మాదిగ పిలుపునిచ్చారు. విద్యారంగ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు అండగా ఎంఎస్ఎఫ్ నిరంతరం పనిచేస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గుంటి వివేక్ మాదిగ, వరుణ్ మాదిగ, అభిరాం మాదిగ, సందీప్, రోహిత్, కిరణ్‌కుమార్, నాగశ్రీ, అర్చన, లక్ష్మి, అర్పిత తదితరులు పాల్గొన్నారు.

## విమోచన స్ఫూర్తితో హక్కుల సాధనకు పోరాటం...

- దివ్యాంగుల హామీలు వెంటనే అమలు చేయాలి
- గజ్జి శంకర్..

**జనం వాయిస్, శాయంపేట, సెప్టెంబరు 17:**



తెలంగాణ విమోచన దినోత్సవం ప్రజల పోరాట స్ఫూర్తికి ప్రతీక అని తల్లి దివ్యాంగుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు గజ్జి శంకర్ అన్నారు.ఈ మేరకు గురువారం మండల కేంద్రంలో విమోచన దినోత్సవం సందర్భంగా తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాల వేసి అమరులను స్మరించుకున్నారు.అనంతరం శంకర్ మాట్లాడుతూ అమరుల త్యాగాల స్ఫూర్తితో దివ్యాంగుల హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాలు, ప్రభుత్వ ప్రయోజనాలు అర్హులైన దివ్యాంగులకు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. హామీల అమలులో జాప్యం చేస్తే ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తల్లి దివ్యాంగుల సేవా సమితి మండల అధ్యక్షుడు ఎర్ర తిరుపతిరెడ్డి, చింతల రమేష్,రఘుపతిరెడ్డి, రాజోతి జ్యోతి పాల్గొన్నారు.

# కేసీఆర్ పాలనలోనే గిరిజనులకు స్వర్ణయుగం

- పెద్ద తండాలో ఘనంగా కృతజ్ఞత ర్యాలీ, కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం.
- రిజర్వేషన్ల పెంపుతో లక్షలాది మంది గిరిజనుల జీవితాల్లో వెలుగులు.
- రేవంత్ రెడ్డి పాలన 'దుష్ట పాలన'.. హామీల అమలు కోసం పోరాడుతాం.
- మాజీ మంత్రి సత్యవతి రాథోడ్.







**కురవి, సెప్టెంబర్ 17 (జనం వాయిస్):**

కేసీఆర్ పాలనలోనే గిరిజనులకు స్వర్ణయుగమని, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనను 'దుష్ట పాలన'గా రాష్ట్ర మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ అభివర్ణించారు. మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని పెద్ద తండాలో ఎస్టీ రిజర్వేషన్ పెంచి నాలుగు సంవత్సరాలు పూర్తికానున్న సందర్భంగా బుధవారం నాడు గిరిజనులు భారీ కృతజ్ఞత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యారు. పెద్ద తండాలో పుట్టి పెరిగిన తనకు చరిత్రలో నిలిచిపోయే విధంగా రాజకీయ అవకాశం కల్పించిన కేసీఆర్‌కు ఆమె కన్నీటి పర్యంతమవుతూ పాదాభివందనాలు తెలిపారు. లక్షలాది మంది గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపిన రిజర్వేషన్ల బిల్లు తెచ్చినప్పుడు తాను మంత్రిగా ఉండటం పూర్వజన్మ సుకృతమని, ఈ జన్మంతా కేసీఆర్‌కు రుణపడి ఉంటానని పేర్కొన్నారు.

### గిరిజన సంక్షేమానికి కేసీఆర్ పెద్దపీట :

తెలంగాణ చరిత్రలో గిరిజనులకు కేసీఆర్ అగ్రతాంబూలం ఇచ్చారని సత్యవతి రాథోడ్ కొనియాడారు. రాష్ట్రంలోని 40 లక్షల మంది గిరిజనుల సంక్షేమం కోసం కేసీఆర్ రిజర్వేషన్లు పెంచడంతో పాటు, నాడు 3,146 గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా మార్చి స్వపరిపాలన అందించారని గుర్తుచేశారు. పోడు భూములను నమ్ముకుని బతుకుతున్న గిరిజన వాసులకు 4 లక్షల 9 వేల ఎకరాలకు పైగా పట్టాలు అందజేశామని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వంలో తన హయాంలో రూ. 53 వేల కోట్లతో గిరిజన సమాజం, తండాల అభివృద్ధికి ఎంతో కృషి చేశామని స్పష్టం చేశారు. కేవలం ఎనిమిదో తరగతి చదువుకున్న తనకు రాష్ట్రంలోని 100 గురుకుల విద్యాలయాల ద్వారా గిరిజన బిడ్డలకు మంచి చేసే భాగ్యాన్ని కేసీఆర్ కల్పించారన్నారు. మానుకోట (మహబూబాబాద్) ప్రాంతానికి మెడికల్ కాలేజీ, ఇంజనీరింగ్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ, హార్టికల్చర్ కాలేజీలతో పాటు అనేక పీజీ, డిగ్రీ, జూనియర్ కాలేజీలు ఇచ్చిన కేసీఆర్ కోసం తన జీవితాన్ని అంకితం చేస్తానని ప్రకటించారు.

### పాదరక్షలు వదిలేసి.. కేసీఆర్ మళ్లీ రావాలనే దీక్షలో..

రాష్ట్రం కేసీఆర్ నాయకత్వంలోనే అభివృద్ధి చెందుతుందని నమ్మిన తాను.. ఆయన మళ్లీ అధికారంలోకి రావాలనే దృఢ సంకల్పంతో నాలుగేళ్ల క్రితం దీక్ష పూనినట్లు సత్యవతి రాథోడ్ వెల్లడించారు. ఆ రోజు నుంచి ఇప్పటివరకు తాను పాదరక్షలు (చెప్పులు) వేసుకోకుండా తిరుగుతున్నానని భావోద్వేగంతో చెప్పారు. కాంగ్రెస్ పార్టీ చెప్పిన అబద్ధపు మాటలకు, నకిలీ సంక్షేమాలకు ఓట్లేసి గిరిజన బిడ్డలు మోసపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 1000 రోజులవుతున్నా గిరిజన సంక్షేమానికి అడిగీ గతీ లేదని, గిరిజన సబ్ ప్లాన్‌ను తుంగలో తొక్కారని మండిపడ్డారు. వచ్చే సబ్సిడీలను రాకుండా చేశారని, గిరిజన హాస్టళ్లలో విషాహారం పెడుతూ గిరిజనుల ప్రాణాలతో ఆడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

### రేవంత్ రెడ్డి పాలనపై పోరాటం.. గిరిజనుల ఐక్యతకు పిలుపు

ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనను 'దుష్ట పాలన'గా సత్యవతి రాథోడ్ అభివర్ణించారు. రేవంత్ రెడ్డి లాంటి నాయకుడు తెలంగాణకు పనికిరాడని, కేసీఆర్ పాలన మాత్రమే రామరాజ్యమని స్పష్టం చేశారు. కేసీఆర్‌ను గెలిపిస్తేనే ప్రజల జీవితాలకు వెలుగు వస్తుందనే ఏకైక నినాదంతో రాష్ట్రమంతా తిరిగి గిరిజన, ఆదివాసీ సమాజాన్ని ఒక తాటి మీదికి తెస్తానని ప్రతిజ్ఞ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం నెరవేర్చేలా మెడలు వంచుతామని, తిరిగి కేసీఆర్ పాలనను తీసుకురావడమే ధ్యేయంగా పనిచేస్తానని చెప్పారు. రాజకీయంలో ఒకసారి గెలుపు, ఓటమి సహజమని, పెద్ద తండా బిడ్డగా తనను ఆదరించిన తల్లిదండ్రులు, అక్కాచెల్లెళ్లకు, అన్నదమ్ములకు ఎల్లవేళలా కృతజ్ఞురాలినై ఉంటానన్నారు. ఈ ఘనమైన కృతజ్ఞత కార్యక్రమం, ర్యాలీలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శ్రీరామ్, మాజీ జడ్పీ పర్సన్ బిందు, సీనియర్ నాయకులు బోడ శ్రీనివాస్, ఐలి నరహరి, బాదే నాగన్నలతో పాటు భారీ సంఖ్యలో గిరిజన మహిళలు, యువకులు, పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

18.09.2026
శుక్రవారం హైదరాబాద్

PRGI NO: TGTEL/26/A0383
డైనమిక్ జనంవాయిస్
తెలుగు దినపత్రిక
నిజం మా మాట | న్యాయం మా ధ్యేయం | ప్రజల కోసం మా ప్రయాణం

# కురవిలో పేద ఎస్టీ కుటుంబం నివాస స్థలానికి ఎసరు..!

- 50 ఏళ్లుగా ఉంటున్న ఇల్లు కూల్చేస్తామంటూ బెదిరింపులు.
- అబాది భూమిని అక్రమంగా పట్టా చేసుకున్నారు.
- అక్రమ పట్టాలపై విచారణ జరపాలని అదనపు కలెక్టర్‌కు బాధితుడి వేడుక.

**కురవి, సెప్టెంబర్ 17 (జనం వాయిస్) :**
మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలో దశాబ్దాలుగా నివాసముంటున్న ఒక నిరుపేద ఎస్టీ కుటుంబానికి చెందిన నివాస స్థలాన్ని కొందరు ఏ. లక్ష్మీనారి, ఏ. సంతోష్, ఏ. వీరన్న, ఏ. సత్యం, ప్రెస్ నవీన్ అనే వ్యక్తులు అక్రమంగా పట్టాలు సృష్టించి ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్న ఘటన వెలుగులోకి వచ్చింది. గత 50 సంవత్సరాలుగా పూరిగుడిసె వేసుకుని, ప్రస్తుతం ఇల్లు



నిర్మించుకుని జీవిస్తున్న తన స్థలాన్ని కాపాడాలంటూ బాధితుడు నిమ్మశెట్టి వెంకన్న జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.

**50 ఏళ్ల నివాసానికి ప్రభుత్వ ఆధారాలున్నా..**
కురవి 1వ వార్డుకు చెందిన ఎరుకల (ఎస్టీ) సామాజిక వర్గానికి చెందిన నిమ్మశెట్టి వెంకన్న (తండ్రి కోటయ్య) గంపలు అల్లుకుంటూ, పందులను సాదుకుంటూ జీవనం సాగిస్తున్నారు. గత యాభై ఏళ్లుగా తాము ఇదే స్థలంలో నివాసం ఉంటున్నామని, ఇందుకు నిదర్శనంగా తమ ఇంటికి ప్రభుత్వ విద్యుత్ మీటర్ కనెక్షన్, మిషన్ భగీరథ నీటి పైప్‌లైన్ కూడా ఉన్నాయని ఆయన తెలిపారు. తాము దీర్ఘకాలంగా ఇక్కడే ఉంటున్నట్లు అన్ని ఆధారాలు తమ వద్ద ఉన్నాయని స్పష్టం చేశారు.

**అబాది భూమిని అక్రమంగా పట్టాలు సృష్టించారంటూ ఆరోపణ :**
తాము నివసిస్తున్న స్థలానికి సంబంధించి కొందరు వ్యక్తులు అబాది భూమి(ప్రభుత్వ)ని అక్రమంగా పట్టాలు పొందినట్లు తమ దృష్టికి వచ్చిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. ఏ. లక్ష్మీనారి, ఏ. సంతోష్, ఏ. వీరన్న, ఏ. సత్యం, ప్రెస్ నవీన్ అనే వ్యక్తులు ఈ స్థలంపై తమకు హక్కు ఉందంటూ, ఇల్లు కూల్చివేస్తామని బెదిరిస్తున్నారని కలెక్టర్‌కు సమర్పించిన దరఖాస్తులో పేర్కొన్నారు. దీనివల్ల తన కుటుంబం తీవ్ర భయాందోళనలకు గురవుతోందని వాపోయారు.

**సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలి :**
ప్రభుత్వ రికార్డులను, సదరు వ్యక్తులకు మంజూరైన పట్టాలను పూర్తిగా పరిశీలించి, అసలు వారికి పట్టాలు ఏ విధంగా మంజూరయ్యాయో సమగ్ర విచారణ జరపాలని వెంకన్న కోరారు. తాము నిరుపేదలమని, తమ దీర్ఘకాలిక నివాసాన్ని పరిగణనలోకి తీసుకుని తమకే నివాస హక్కు కల్పించాలని వేడుకున్నారు. అంతేకాకుండా, విచారణ పూర్తయ్యే వరకు ఎవరూ తమ ఇంటిని కూల్చివేయకుండా, ఆక్రమించకుండా తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టర్ స్పందించి తమకు న్యాయం చేయాలని బాధితుడు వినమ్రంగా ప్రార్థించారు. సమగ్ర విచారణ చేసి న్యాయం చేస్తామని రెవిన్యూ అదనపు కలెక్టర్ చెప్పారని తెలిపారు.

# ఓటు హక్కుపై అవగాహన.. ప్రజాపాలనకు శ్రీకారం

- అయ్యగారిపల్లి గ్రామంలో ఓటు హక్కు పరిరక్షణపై అవగాహన కార్యక్రమం.



**కురవి, సెప్టెంబర్ 17 (జనం వాయిస్):**
మహబూబాబాద్ జిల్లా కురవి మండలం అయ్యగారిపల్లి గ్రామంలో ప్రతి ఒక్క ఓటును కాపాడుకోవాలని, ప్రతి ఓటరు తన ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ జక్కుల మాధవి నాగన్న ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రజలకు ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. అదేవిధంగా అయ్యగారిపల్లి గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమ ప్రారంభోత్సవం సందర్భంగా జాతీయ జెండాను గ్రామ సర్పంచ్ జక్కుల మాధవి నాగన్న ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జీపీఓ ప్రియాంక, బీఎల్ఓలు సరిత, శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శి పార్వతి, వార్డు సభ్యులు చైతన్యరెడ్డి, అనిల్, వడ్లకొండ రమణ, రాములు, కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాలగాని శ్రీను, కోన అనిల్, అయ్యగారిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర బిక్షపతి యాదవ్, యూత్ అధ్యక్షుడు తాడపైన లింగబాబు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ముగ్గురు విద్యార్థినుల ఎంపిక



**కురవి, సెప్టెంబర్ 17 (జనం వాయిస్):**
తెలంగాణ ఆదర్శ పాఠశాల, నేరడకు చెందిన ముగ్గురు విద్యార్థినులు సబ్‌జూనియర్ సాఫ్ట్‌బాల్ బాలికల రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న ఎన్. శరోన్ (7వ తరగతి–బి), సాత్విక (7వ తరగతి), ఎస్.డి. మోనా (7వ తరగతి) నిజామాబాద్‌లో నిర్వహించనున్న సబ్‌జూనియర్ సాఫ్ట్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై. శ్రీకాంత్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులను అభినందించారు. క్రీడల్లో విద్యార్థులు ప్రతిభను చాటుతూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి పాఠశాలకు, మండలానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థినులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా పిఈటి ఐనాల సురేష్ ఉన్నారు.

# జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్‌కు ఆదర్శ పాఠశాల విద్యార్థులు.

## జోనల్ స్థాయి పోటీల్లో సత్తా చాటిన క్రీడాకారులు.

**మహబూబాబాద్, సెప్టెంబర్ 17 (జనం వాయిస్):**
ఇటీవల 7, 8 తేదీల్లో కంబాలపల్లిలో నిర్వహించిన మహబూబాబాద్ జోనల్ స్థాయి స్కూల్ గేమ్స్ పోటీల్లో ఆదర్శ పాఠశాల విద్యార్థులు ఖో–ఖో, కబడ్డీ విభాగాల్లో ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో మహబూబాబాద్ మండలం ప్రథమ స్థానంలో నిలిచేందుకు ఆదర్శ పాఠశాల విద్యార్థులు విశేషంగా కృషి చేశారు. పాఠశాలకు చెందిన ప్రవళిక మహబూబాబాద్ జోన్ కబడ్డీ జట్టు కెప్టెన్‌గా, ఖో–ఖో జట్టు కెప్టెన్‌గా ఎంపికయ్యారు. అదేవిధంగా కావేరి (ఖో–ఖో), శ్రావణ్ (కబడ్డీ) జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. కాగా భార్గవి ఖో–ఖో, పావని కబడ్డీ విభాగాల్లో జోనల్ స్థాయిలో మహబూబాబాద్ మండలం తరఫున ప్రథమ స్థానం సాధించారు. విద్యార్థుల ప్రతిభ పట్ల పాఠశాల ప్రిన్సిపల్ ఉపేందర్ రావు, పీడీ వర్మతో పాటు ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు. జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించి, మరింత ప్రతిభ కనబరిచి పాఠశాలకు, మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



# ఘనంగా మోడీజీ జన్మదిన వేడుకలు

## సుధా హైస్కూల్‌లో విద్యార్థుల వినూత్న శుభాకాంక్షలు




**సెప్టెంబర్ 17 జనం వాయిస్ పాలకుర్తి:**
భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని సుధా హైస్కూల్‌లో గురువారం ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు వినూత్న రీతిలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనే ఆకృతిలో విద్యార్థులను క్రమబద్ధంగా కూర్చోబెట్టి, సమిష్టిగా మోదీజీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థుల ఈ వినూత్న ప్రదర్శన పాఠశాల ఆవరణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దేశ నాయకుడి జన్మదినాన్ని పురస్కరించుకుని విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ నాయకుల పట్ల గౌరవభావాన్ని పెంపొందించేలా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రాపాక విజయ్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో దేశం, సమాజం, నాయకత్వం పట్ల అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో, సమిష్టి స్ఫూర్తితో కార్యక్రమంలో పాల్గొనడం అభినందనీయమన్నారు. పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థులను సమన్వయం చేస్తూ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. విద్యార్థుల ప్రత్యేక ఆకృతి, ఉత్సాహభరితమైన పాల్గొనడం పాఠశాలలో సందడి వాతావరణాన్ని నెలకొల్పింది. విద్యార్థుల వినూత్న ప్రదర్శనతో మోదీజీ జన్మదిన వేడుకలు సుధా హైస్కూల్‌లో ప్రత్యేకంగా నిలిచాయి.

# కురవి ఉన్నత పాఠశాలలో స్వచ్ఛత పక్వాడపై పోటీలు

## విద్యార్థుల్లో పరిశుభ్రతపై అవగాహన పెంచాలి : సర్పంచ్ లక్ష్మి రాజు నాయక్.

**కురవి, సెప్టెంబర్ 17 (జనం వాయిస్):**
కురవి ఉన్నత పాఠశాలలో స్వచ్ఛత పక్వాడ కార్యక్రమంలో భాగంగా గురువారం వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ లక్ష్మి రాజు నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు స్వచ్ఛత, పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సర్పంచ్ విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలోని పిచ్చి మొక్కలను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ముత్యాల శ్రీధర్ అధ్యక్షతన స్వచ్ఛత పక్వాడపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాసరచన, వక్తృత్వం, చిత్రలేఖనం పోటీల్లో ప్రతిభ కనబరిచి విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు స్వచ్ఛత సందేశాన్ని కుటుంబ సభ్యులు, సమాజంలోకి తీసుకెళ్లాలని నిర్వాహకులు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఈఓ రాజేశ్వర్, ఉపాధ్యాయులు శ్యామలాదేవి, దైద వెంకటేశ్వర్లు, గుండోజు నరసింహాచారి, బొందిలి వెంకన్న, బొంగాని మల్లికార్జున్ రావు, బేతమల్ల ప్రేమ సాగర్, బండి రవీందర్, భూక్యా బాలాజీ, తాళ్లపల్లి యాకమ్మ, యాకూబ్ అలీ, మల్లయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# సెప్టెంబర్ 17.. విమోచన కాదు.. విలీనం కాదు.. విద్రోహమే!

## చరిత్రను వక్రీకరించకుండా వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి : సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ

**మహబూబాబాద్, సెప్టెంబర్ 17 (జనం వాయిస్):**
సెప్టెంబర్ 17ను విమోచన దినంగా, విముక్తి దినంగా, విలీన దినంగా పేర్కొనడం సరికాదని, అది ముమ్మాటికీ విద్రోహ దినమేనని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మండల వెంకన్న అన్నారు. మహబూబాబాద్ పట్టణంలోని బట్టు అంజయ్య స్మారక భవనంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో "సెప్టెంబర్ 17 విమోచన కాదు.. విలీనం కాదు.. ముమ్మాటికీ విద్రోహమే" అనే అంశంపై సదస్సు నిర్వహించారు. సదస్సుకు పార్టీ జిల్లా నాయకులు కామ్రేడ్ సూర్యం అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కామ్రేడ్ మండల వెంకన్న మాట్లాడుతూ.. సెప్టెంబర్ 17కు సంబంధించిన చారిత్రక పరిణామాలను ప్రజలు వాస్తవిక దృక్పథంతో అర్థం చేసుకోవాలని అన్నారు. నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరించకుండా, అప్పటి సామాజిక, రాజకీయ పరిణామాలను సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు.

**ప్రజా పోరాటాల చరిత్రను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**
అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ గౌని ఐలయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రజల పోరాట చరిత్ర, రైతాంగ ఉద్యమాల పాత్రను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా పోరాటాల చరిత్రను వక్రీకరించే




ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ, చారిత్రక వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సదస్సులో నాయకులు సెప్టెంబర్ 17 చారిత్రక నేపథ్యంపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. ప్రజా ఉద్యమాల చరిత్రను అధ్యయనం చేసి వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జడ సత్యనారాయణ, గుజ్జు దేవేందర్, పార్టీ జిల్లా నాయకులు హాలావత్ లింగన్న, ఎస్. పుల్లయ్య, శ్రీశైలం, జి. సక్రు, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పర్వత కోటేశ్, శివారపు శ్రీధర్, పీవైఎల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సామ పాపయ్య, బట్టు చైతన్య, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి బట్టు చైతన్య, పీఓడబ్ల్యూ నాయకులు ఊకె పద్మ, గుజ్జు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# గణపతి మండపాల వద్ద లడ్డూలు మాయం!

- చంద్రనగర్ కాలనీలో రెండు చోట్ల ఘటన.
- సీసీ కెమెరాలతో దర్యాప్తు చేయాలని భక్తుల డిమాండ్.

**మహబూబాబాద్, సెప్టెంబర్ 17 (జనం వాయిస్):**
మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు బేతోలు చంద్రనగర్ కాలనీలో గణపతి మండపాల వద్ద భక్తులు సమర్పించిన లడ్డూలు మాయమైన ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. రెండు వేర్వేరు గణపతి మండపాల వద్ద భక్తిశ్రద్ధలతో సమర్పించిన లడ్డూలు కనిపించకపోవడంతో కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికుల సమాచారం మేరకు.. గణపతికి సమర్పించిన లడ్డూలను గుర్తుతెలియని వ్యక్తులు తీసుకెళ్లి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. లడ్డూలకు చుట్టిన దారాల ఆనవాళ్లు కనిపించడంతో ఈ అనుమానాలు వ్యక్తమవుతున్నట్లు తెలిపారు. భక్తులు ఎంతో విశ్వాసంతో సమర్పించిన ప్రసాదం కనిపించకపోవడం బాధాకరమని కాలనీవాసులు పేర్కొన్నారు. ఘటనపై పోలీసులు సమగ్రంగా విచారణ చేపట్టి, మండపాల పరిసరాల్లోని సీసీ కెమెరా దృశ్యాలను పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని కోరుతున్నారు. లడ్డూలు ఎవరు తీసుకెళ్లారనే విషయాన్ని నిగ్గుతేల్చి, బాధ్యులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చంద్రనగర్ కాలనీవాసులు పోలీసులను విజ్ఞప్తి చేశారు.



# నూతన సీఐ భరత్ సుమన్ ను కలిసిన జర్నలిస్టులు

**సెప్టెంబర్ 17 జనం వాయిస్ పాలకుర్తి:**
పాలకుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన భరత్ సుమన్ ను గురువారం పాలకుర్తి మండల జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో జర్నలిస్టుల సహకారం అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు చిట్యాల యాకయ్య. సలేంద్ర సోమన్న. తాళ్లపల్లి మల్లయ్య. వార్డు సభ్యుడు వీరమనేని హనుమంతరావు ఉన్నారు.



# తెలంగాణ విలీన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ

**కురవి, సెప్టెంబర్ 17 (జనం వాయిస్):** తెలంగాణ విలీన దినోత్సవాన్ని పురస్కరించుకుని కురవి పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ విలీన దినోత్సవ ప్రాధాన్యతను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ టౌన్ కార్యదర్శి తుర్క రమేష్, దూదికట్ల సారయ్య, బొల్లం ఉప్పలయ్య, కలగూర నాగరాజు, బొడ్డు ఉదయ్, నిలుగొండ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

- అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్ల మంజూరుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి.
- ఉద్యోగులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి: కలెక్టర్ స్నేహ శబరిష్.

**మహబూబాబాద్, సెప్టెంబర్ 17 (జనం వాయిస్):**
ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరిని గుర్తించి, ముఖ్యంగా పూరి గుడిసెల్లో నివసిస్తున్న వారి వివరాలను సేకరించి ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని సూచించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె. అనిల్‌కుమార్, ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, హౌసింగ్ పీడీ పురుషోత్తం తదితరులతో కలిసి ఇందిరమ్మ ఇళ్లు, రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణంపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పనులను వేగవంతం చేయాలని, లబ్ధిదారులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించి ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వివిధ దశల్లో నిర్మాణం పూర్తయిన ఇళ్లకు సంబంధించిన బిల్లులను మంజూరు చేయాలని, రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణంపైనా వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు.

**రోడ్డు భద్రతపై ప్రత్యేక దృష్టి**
ఉద్యోగులు సైతం బాధ్యతాయుతంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కలెక్టర్ స్నేహ శబరిష్ సూచించారు. హౌసింగ్ శాఖ అసిస్టెంట్ ఇంజినీర్లు, సిబ్బంది క్షేత్రస్థాయి పర్యటనలకు ద్విచక్ర వాహనాలపై వెళ్లే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని తెలిపారు. ఈ సందర్భంగా హౌసింగ్ శాఖకు చెందిన 22 మంది ఉద్యోగులకు హెల్మెట్లను పంపిణీ చేశారు. ఇప్పటికే జిల్లావ్యాప్తంగా రోడ్డు భద్రతపై అనేక కార్యక్రమాలు నిర్వహించామని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించి తమను, తమ కుటుంబాలను రక్షించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు అబ్దుల్ హకీమ్, రాజన్న, అసిస్టెంట్ ఇంజినీర్లు, హౌసింగ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించొద్దు

**సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం.**
**కామాక్షి ఫంక్షన్ హాల్లో భారీ బహిరంగ సభ.**

**సెప్టెంబర్ 17, జనం వాయిస్, పాలకుర్తి:**
తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రను వక్రీకరించి మత విద్వేషాలకు, రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకోవాలని చూస్తే ప్రజలు సహించబోరని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ తమ్మినేని వీరభద్రం అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం స్ఫూర్తిని ఎవరూ చెరిపివేయలేరని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 17 సందర్భంగా జనగామ పట్టణంలోని కామాక్షి ఫంక్షన్ హాల్ లో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట అమరవీరుల బహిరంగ సభకు సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అధ్యక్షత వహించారు ముఖ్యఅతిథిగా సిపిఎం కేంద్ర కమిటీ తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం కేవలం నిజాం పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటం మాత్రమే కాదని, భూస్వామ్య దోపిడీ, వెట్టిచాకిరీ, నిరంకుశత్వానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టుల నాయకత్వంలో సామాన్య ప్రజలు సాగించిన మహత్తర ప్రజా పోరాటమని అన్నారు. వేలాది మంది ప్రాణత్యాగాలతో, అనేక గ్రామాలను విముక్తి చేసి, పేదలకు భూములు పంచి, గ్రామ ప్రజలకు ప్రత్యామ్నాయ ప్రజా పాలనకు పునాదులు వేసిన ఆ పోరాటాన్ని కేవలం ఒక మతానికి, మరో మతానికి మధ్య జరిగిన ఘర్షణగా చిత్రీకరించడం చరిత్రను వక్రీకరించడమేనన్నారు. నాటి హైదరాబాద్ సంస్థానంలో పాలకుడు ముస్లిం కావడం వాస్తవమే అయినప్పటికీ, ప్రజలను ప్రత్యక్షంగా దోపిడీ చేసిన భూస్వాములు, దేశ్‌ముఖ్‌లు, జాగీర్దార్లలో వివిధ మతాలకు చెందినవారు ఉన్నారని తమ్మినేని వీరభద్రం గుర్తుచేశారు. నిజాం వ్యతిరేక పోరాటంలో హిందువులు, ముస్లింలు కలిసి పాల్గొన్నారని, బందగీ, మఖ్దూం మొహియుద్దీన్, షోయబుల్లాఖాన్ వంటి ముస్లిం ప్రజా నాయకులు కూడా నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడారని తెలిపారు. అదే సమయంలో విసునూరు దేశ్‌ముఖ్ రామచంద్రారెడ్డి వంటి హిందూ భూస్వాములు నిజాం పాలనకు అండగా నిలిచిన విషయాన్ని చరిత్ర చెబుతోందన్నారు. అందువల్ల తెలంగాణ సాయుధ పోరాటాన్ని హిందూ--ముస్లిం పోరాటంగా చిత్రీకరించడం వాస్తవాలకు విరుద్ధమని అన్నారు. సెప్టెంబర్ 17న నిజాం భారత సైన్యాల ముందు లొంగిపోయిన ఘటనను మాత్రమే చూపిస్తూ మొత్తం తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను మరుగునపరచే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన విమర్శించారు. ఈ చారిత్రక ఘటనను మతపరమైన విద్వేషాలను రెచ్చగొట్టేందుకు ఉపయోగించడం ప్రమాదకరమన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం ప్రారంభం సెప్టెంబర్ 17న కాలేదని, ఆ రోజుతో పోరాటం ముగియలేదని చెప్పారు. నిజాం లొంగిపోయిన తరువాత కూడా తెలంగాణలో కమ్యూనిస్టులపై, ప్రజా ఉద్యమాలపై సైనిక అణచివేత కొనసాగిందని పేర్కొన్నారు. అందువల్ల సెప్టెంబర్ 17 చుట్టూ జరుగుతున్న రాజకీయ ప్రచారాలను చారిత్రక సందర్భంలోనే ప్రజలు అర్థం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

**కమ్యూనిస్టుల పాత్రను చరిత్ర నుంచి చెరిపేయలేరు**
తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నాయకత్వం వహించిన కమ్యూనిస్టుల పాత్రను మరుగునపరచేందుకు వివిధ రాజకీయ శక్తులు ప్రయత్నిస్తున్నాయని తమ్మినేని వీరభద్రం అన్నారు. పోరాటంలో పాల్గొనని శక్తులు నేడు ఆ పోరాట వారసత్వాన్ని తమ ఖాతాలో వేసుకునేందుకు ప్రయత్నించడం విడ్డూరంగా ఉందన్నారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ నిర్మూలన కోసం, గౌరవప్రదమైన జీవితం కోసం రైతులు, కూలీలు, మహిళలు, సామాన్య ప్రజలు చేసిన పోరాటమే తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటమని అన్నారు. ఆ పోరాట ఫలితంగా భూసంస్కరణల ప్రశ్న దేశ రాజకీయ ఎజెండాలోకి వచ్చిందని పేర్కొన్నారు.
ప్రజల ఐక్యతను దెబ్బతీయడమే మతతత్వ రాజకీయాల లక్ష్యం
నేటి పరిస్థితుల్లో ఆకలి, నిరుద్యోగం, అసమానతలు, కార్మిక--రైతు సమస్యలు తీవ్రమవుతున్న సమయంలో ప్రజల దృష్టిని అసలు సమస్యల నుంచి మళ్లించేందుకు మత విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని తమ్మినేని వీరభద్రం అన్నారు. మతం పేరుతో ప్రజలను విడదీసి రాజకీయ ప్రయోజనాలు పొందాలని చూసే శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ పోరాటం మనకు నేర్పిన ప్రధాన పాఠం ప్రజల ఐక్యతేనని, కులమతాలకు అతీతంగా శ్రమజీవులు ఒక్కటై పోరాడితేనే సామాజిక మార్పు సాధ్యమవుతుందని అన్నారు.

**నేటి తరానికి తెలంగాణ పోరాట స్ఫూర్తి అవసరం**
సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ మాట్లాడుతూ
ప్రజలు పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకోవడానికి, పెరుగుతున్న అసమానతలు--దోపిడీ--మత విద్వేషాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులేనన్నారు తెలంగాణ సాయుధ పోరాటం గురించి మాట్లాడే నైతిక హక్కు బిజెపికి లేదని తీవ్రంగా మండిపడ్డారు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చరిత్రను వక్రీకరించినంత మాత్రాన దాని నిజాలను ప్రజల నుంచి దాచలేరని,. చరిత్రను చెరిపేయలేరు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లడమే అమరవీరులకు నిజమైన నివాళి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు ఇర్రి అహల్య సాంబరాజు యాదగిరి రాపర్తి సోమయ్య సింగారపు రమేష్ బొట్ల శేఖర్ రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జోగు ప్రకాష్ బూడిద గోపి సుంచూ విజయేందర్ మునిగల రమేష్ పోతుకునూరి ఉపేందర్ బోడ నరేందర్ గుండెబోయిన రాజు ఎండి షబానా ఎండి అజారుద్దీన్ బెల్లంకొండ వెంకటేష్ చిట్యాల సోమన్న పార్టీ మండల కార్యదర్శులు సాదం రమేష్ మాచర్ల సారయ్య బొడ్డు కరుణాకర్ ఇంటి వెంకటరెడ్డి పండుగ రాజారాం బాల్య వెంకట మల్లయ్య దాసగొని సుమా ఏదునూరి మదర్ పార్టీ నాయకులు దేవదానం కళ్యాణం లింగం ఎండి దస్తగిరి మీట్య నాయక్ భీమగోని చంద్రయ్య పంపర మల్లేశం కుర్ర ఉప్పలయ్య సోమసత్యం వెంకటేష్ ఉపేందర్ రాజు వివిధ మండలాలకు చెందిన పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు









# "జనం వాయిస్" కథనానికి స్పందన.

**గాయపడిన పంచాయతీ కార్మికుడి కుటుంబానికి కాంగ్రెస్ నేతల ఆర్థిక భరోసా**

**కురవి, సెప్టెంబర్ 17 (జనం వాయిస్):**
ఇటీవల జనం వాయిస్ దినపత్రికలో "విద్యుత్ లైట్లు ఏర్పాటు చేస్తుండగా స్తంభం విరిగి రెండు చేతులకు గాయాలు.. మంచానికే పరిమితమైన పంచాయతీ కార్మికుడు పాక కృష్ణ" అనే కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి స్పందించిన కాంగ్రెస్ నాయకులు పాక కృష్ణ కుటుంబాన్ని పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కష్టకాలంలో కుటుంబానికి అండగా నిలుస్తూ ఆర్థిక సహాయం అందించారు. పాక కృష్ణ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, అవసరమైన సహాయాన్ని అందించేందుకు తమ వంతు కృషి చేస్తామని నాయకులు తెలిపారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే జనం వాయిస్ కథనానికి స్పందించి బాధిత కుటుంబానికి అండగా నిలిచిన కాంగ్రెస్ నాయకులను


డైనమిక్ జనం వాయిస్ తెలుగు దినపత్రిక
epaper.janamvoice.com | Date: 16 Sep, 2026 | Page: 5

**రెక్కాడితే గానీ డొక్కాడని కుటుంబానికి కష్టకాలం..!**

- ప్రమాదంలో రెండు చేతులు కోల్పోయిన పంచాయతీ కార్మికుడు.
- కుటుంబ పోషణ భారంగా మారిన వైనం.
- వీధిలైట్ అమర్చుతుండగా కూలిన విద్యుత్ స్తంభం.
- రెండు చేతులు విరిగి మంచానికే పరిమితమైన పాక కృష్ణ.

కురవి, సెప్టెంబర్ 15 (జనం వాయిస్):

epaper.janamvoice.com | 16 Sep, 2026 | Page: 5 | Clip ID: C-936865
For more details, visit epaper.janamvoice.com

స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కురవి టౌన్ అధ్యక్షుడు నారాయణ రాజేందర్ కుమార్, గార్లపాటి



భరద్వాజ్, మండల ఉపాధ్యక్షుడు ఆవిర మోహనరావు, వార్డు సభ్యులు దైద భద్రయ్య, మండల నాయకులు శ్యామల శ్రీనివాస్, బండి మల్లయ్య, బిఎల్ఎ సంగెం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులకు కేసీఆర్ పాలన స్వర్ణయుగం : గుగులోతు రవినాయక్



**కురవి, సెప్టెంబర్ 17 (జనం వాయిస్):**
లంబాడీలకు రిజర్వేషన్‌ను 6 నుంచి 10 శాతానికి పెంచిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను గిరిజనులు జీవితాంతం గుర్తుంచుకోవాలని బీఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్ అన్నారు. కేసీఆర్ పాలన గిరిజనులకు స్వర్ణయుగం లాంటిదని పేర్కొన్నారు. కురవి మండలంలోని ఎలుకచెట్టుతండా, బాల్యతండా గ్రామపంచాయతీలలో గురువారం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. లంబాడీలకు రిజర్వేషన్ కల్పించి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా తండాల్లో ఈ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. 'మా తండాలో మా రాజ్యం' అనే నినాదంతో గిరిజనులు చేసిన పోరాటాన్ని గుర్తించి 3,146 తండాలను గ్రామపంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని రవినాయక్ అన్నారు. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో బంజారా భవన్ నిర్మాణంతో గిరిజనుల ఆత్మగౌరవాన్ని పెంచారని పేర్కొన్నారు. రాష్ట్రంలో నాలుగు లక్షల ఎకరాలకు పైగా పోడు భూములకు పట్టాలు ఇచ్చినట్లు తెలిపారు. గిరిజన మహిళల తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు మిషన్ భగీరథను అమలు చేశారని, గిరిజనుల సంక్షేమం కోసం పలు పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. వ్యవసాయ మార్కెట్లు, మద్యం దుకాణాల్లో ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించినట్లు పేర్కొన్నారు. సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని రవినాయక్ అన్నారు. చేవెళ్లలో ప్రకటించిన ఎస్టీ డిక్లరేషన్‌ను అమలు చేయకుండా ప్రస్తుత ప్రభుత్వం జాప్యం చేయడం తగదని విమర్శించారు. సేవాలాల్ కార్పొరేషన్ పరిస్థితిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లిస్తున్నారనే ఆరోపణలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో ఎలుకచెట్టుతండా సర్పంచ్ మాలోత్ రమేష్ నాయక్, బాల్యతండా సర్పంచ్ బానోత్ సునీత రాందాస్, ఉపసర్పంచ్ బానోత్ యాకయ్య, వార్డు సభ్యులు, తండా పెద్దలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో జవాబుదారీతనం కీలకం

**జాతీయ జెండాను ఆవిష్కరించిన మహబూబాబాద్ ఎస్పీ డా. శబరీష్**

**మహబూబాబాద్, సెప్టెంబర్ 17 (జనం వాయిస్):**
తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని మహబూబాబాద్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో గురువారం జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు జిల్లా ప్రజలకు ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ హైదరాబాద్ సంస్థానం నిజాం పాలనలో కొనసాగిందని తెలిపారు. కేంద్ర హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో చేపట్టిన ఆపరేషన్ పోలో అనంతరం 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం అయిన చారిత్రక ఘట్టాన్ని గుర్తు చేశారు.

**ప్రజా సంక్షేమమే ప్రజాపాలన లక్ష్యం**
ప్రజాస్వామ్య పాలనలో ప్రజల సంక్షేమంతో పాటు పారదర్శకత, జవాబుదారీతనం అత్యంత కీలకమని ఎస్పీ





పేర్కొన్నారు. ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా అందేలా ప్రజాపాలన వ్యవస్థ పనిచేయాలని అన్నారు.

**ప్రజల భద్రతకు పోలీసులే కీలకం**
శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల రక్షణ పోలీసుల ప్రధాన బాధ్యత అని ఎస్పీ స్పష్టం చేశారు. ప్రజలకు మరింత చేరువగా ఉంటూ వారి సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా పాలనలో అభివృద్ధి పరుగులు..!

**సంక్షేమ పథకాలతో ప్రజలకు అండగా ప్రభుత్వం.**
**ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్.**

**మహబూబాబాద్, సెప్టెంబర్ 17 (జనం వాయిస్):**
తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో గురువారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, ఎస్పీ డాక్టర్ శబరిష్‌లతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే అభయహస్తం హామీల అమలుకు శ్రీకారం చుట్టిందని ప్రభుత్వ విప్ తెలిపారు. భూ సమస్యల పరిష్కారం, విద్య, గృహ నిర్మాణం, విద్యుత్, పౌర సరఫరాలు, వైద్యం, వ్యవసాయం, పరిశ్రమల రంగాల్లో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను వివరించారు.

**780 మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు**
నారాయణపురం గ్రామంలో గతంలో నెలకొన్న రెవెన్యూ--ఫారెస్ట్ రికార్డుల సమస్యకు పరిష్కారం చూపినట్లు తెలిపారు. జి .ఓ .ఎంఎస్.నెం.94 ద్వారా సంబంధిత సర్వే నంబర్లలో నమోదైన 'అడవి/ఫారెస్ట్' సబ్‌డివిజన్‌ను ధరణి పోర్టల్ నుంచి తొలగించిన అనంతరం సమగ్ర రీ-సర్వే చేపట్టామని చెప్పారు. రీ-సర్వే అనంతరం 780 మంది రైతులకు 1,468.15 ఎకరాలకు సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకాలను ఆగస్టు 31న పంపిణీ చేసినట్లు వెల్లడించారు. జిల్లాలో 70 గ్రామాలకు రీ-సర్వే ఆమోదం లభించగా, 11 గ్రామాల్లో సర్వే ప్రారంభమైనట్లు తెలిపారు.

**పరిశ్రమలు, ఉపాధికి ప్రోత్సాహం**
2026--27లో టీజీ-ఐపాస్ ద్వారా 25 పరిశ్రమలకు



రూ.42 కోట్ల పెట్టుబడులతో అనుమతులు మంజూరు చేసి 236 మందికి ఉపాధి అవకాశాలు కల్పించినట్లు చెప్పారు. టీ-ప్రైడ్ పథకం కింద ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు చెందిన 79 యూనిట్లకు రూ.4 కోట్ల పెట్టుబడి రాయితీ మంజూరైందన్నారు.

**విద్యారంగంలో కొత్త కార్యక్రమాలు**
జిల్లాలో 1,044 పాఠశాలల్లో 94,973 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు. నెల్లికుదురు, నర్సింహులపేట ప్రభుత్వ పాఠశాలలను తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌గా ఎంపిక చేసి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. గూడూరు మండలం బొద్దుగొండ, కురవి మండలం అయ్యగారిపల్లిలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ పనులు ప్రారంభమైనట్లు తెలిపారు.

**ఇందిరమ్మ ఇళ్లకు రూ.234 కోట్ల చెల్లింపులు**
జిల్లాకు 10,651 ఇందిరమ్మ ఇళ్లు కేటాయించగా, 1,100 ఇళ్లు ఏజెన్సీ ప్రాంత గిరిజనులకు కేటాయించినట్లు చెప్పారు. 99 రోజుల ప్రణాళికలో 3,685 ఇళ్ల లక్ష్యాన్ని 100 శాతం పూర్తి చేసి రాష్ట్రంలో నాలుగో స్థానం సాధించినట్లు తెలిపారు. ఇప్పటివరకు లబ్ధిదారుల ఖాతాల్లో రూ.234 కోట్లు జమ చేసినట్లు వెల్లడించారు.

**మహిళలకు మహాలక్ష్మి పథకం ప్రయోజనం**
డిసెంబర్ 2023 నుంచి ఆగస్టు 2026 వరకు మహబూబాబాద్, తొర్రూరు డిపోల బస్సుల్లో 4.72 కోట్ల మంది మహిళలు ప్రయాణించి రూ.244.73 కోట్లను ఆదా చేసుకున్నట్లు ప్రభుత్వ విప్ తెలిపారు.

**ఉచిత విద్యుత్‌తో లక్షల కుటుంబాలకు లబ్ధి**
గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్లలోపు వినియోగదారులకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో 1,16,464 కుటుంబాలకు రూ.88.70 కోట్ల సబ్సిడీ లబ్ధి చేకూరిందన్నారు. వ్యవసాయ విద్యుత్ కింద 97,850 మంది రైతులకు రూ.1,945.93 కోట్ల సబ్సిడీ లబ్ధి చేకూరినట్లు తెలిపారు.

**రైతు భరోసా.. రైతు బీమాకు భారీగా నిధులు**
2026--27 వానాకాలం సీజన్‌కు 2,14,625 మంది రైతుల ఖాతాల్లో రూ.268 కోట్లు జమ చేసినట్లు తెలిపారు. రైతు బీమా కింద 770 మంది మృతిచెందిన రైతుల నామినీ ఖాతాల్లో రూ.38 కోట్లు జమ చేసినట్లు చెప్పారు. ప్రకృతి వ్యవసాయం కింద 2,125 మంది రైతులకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు.

**ఆరోగ్యశ్రీ పరిమితి రూ.10 లక్షలకు పెంపు**
రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద ఉచిత వైద్య చికిత్స పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచినట్లు ప్రభుత్వ విప్ తెలిపారు. జిల్లాలో ఈ పథకం ద్వారా 11,097 మందికి రూ.33.74 కోట్ల వ్యయంతో వైద్యం అందించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ బి.లావణ్య, అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్, ఇన్‌చార్జి అదనపు కలెక్టర్, హౌసింగ్ పీడీ పురుషోత్తం, డీఆర్వో నాగలక్ష్మి, డీఆర్డీఓ పీడీ మధుసూదన రాజు, డీఏఓ విజయచంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, పుర ప్రముఖులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by GATTU MAHESH, Printed at M R PUBLICATIONS, # 6-3-1880, Vanasthalipuram, Rangareddy, Telangana, 500070, EDITOR: GATTU MAHESH, JANAMVOICE PUBLICATIONS, 2-80/A, VILL: ADAVISRIRAMPUR, MANDAL: MUTHARAM, DIST: PEDDAPALLI, TELANGANA , 505184. PRGI NO: TGTEL/26/A0383, CELL: 8008398069, MAIL ID: janamvoicedaily@gmail.com